మా కలం.. మీ గళం..


# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 109 శనివారం 04 - 10 - 2025 పేజీలు: 8 వెల: 4

## ఏపీ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల



2లో..

# సర్వ 'జన' రక్షకుడు

- యం.బి.బి.యస్ చేసి సివిల్స్ రాసిన లక్ష్యసాధకుడు..
- విదేశాలకేగి,రూ.లక్షలు ఆర్జించే అవకాశమున్నా మనస్కరించని స్వదేశీ సేవకుడు
- ఖాకీ దుస్తుల్లో కారుణ్యమూర్తి
- ముక్కుసూటి తనమే తన బలం అదే తన బలహీనత
- ఫ్రెండ్లీ పోలీసింగ్ తో నేర నియంత్రణ సాధ్యపడదంటోన్న సత్యవాది

8లో..





## పెరిగిన ఆధార్ అప్‌డేట్ సర్వీస్ ఛార్జెస్

మన గళం, న్యూఢిల్లీ : నేటి సమాజంలో ఆధార్ కార్డు వినియోగం ఎంత కీలకంగా మారిందో ప్రతి ఒక్కరికీ తెలుసు. సిమ్ కార్డు కొనుగోలు మొదలు బ్యాంకు ఖాతాలు తెరవడం, వాహనాలు, ఇండ్లు, భూముల క్రయ విక్రయాలు.. ప్రభుత్వ పథకాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్ వంటి వాటికి అధార్ తప్పనిసరి అయ్యింది. అయితే.. వయసు పెరుగుతున్న కొద్దీ వ్యక్తుల ముఖాల్లో తేడాలు వస్తుండడం సర్వసాధారణం. దీంతోపాటు

2 లో..

## సుమన్ టీవీ కార్యాలయంలో

# ఘనంగా విజయదశమి వేడుకలు



(మన గళం,కర్నూలు నరసింహారెడ్డి నగర్) : కర్నూలు నగరంలోని స్థానిక నరసింహా రెడ్డి నగర్ లో ఉన్న సుమన్ టీవీ కార్యాలయంలో విజయదశమి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. దసరా పర్వదిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఆ కార్యాలయంలో సుమన్ టీవీ కర్నూలు, నంద్యాల, మహబూబ్ నగర్ జిల్లాల ఫ్రాంఛైసీ పార్ట్ నర్, ఏ.పి.ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర,తన సతీమణి హిమబింధు సమేతంగా భక్తి,శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తమ సంస్థల్లో విధులు నిర్వర్తించే సిబ్బందికి దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సుమన్ టీవీ కర్నూలు ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్ ఎన్.జి.కిరణ్, భాజపా కోశాధికారి లోకేష్ ,హీరా ఇన్ సర్వీస్ అపార్ట్ మెంట్స్ ఇంఛార్జ్ వేముల శివశెట్టి,రిపోర్టర్ కిషోర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కాటం సాయి, కల్లూరు మండల వాల్మీకీ సంఘం అధ్యక్షుడు పర్ల శివ, సివిల్ ఇంజనీర్,ఎర్రబురుజు ఎల్లమ్మ దేవస్థాన ఆలయ కమిటి సభ్యుడు మనోజ్ అలియాస్ శివ,సుమన్ టీవీ వీడియో ఎడిటర్ యశ్వంత్,డ్రైవర్ మల్లి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలకు భారత్ దారిచూపుతోంది



### - భారత్‌పై ప్రశంసల వర్షం కురిపించిన బిల్ గేట్స్

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచ కుబేరుల్లో ఒకరైన బిల్ గేట్స్ భారత్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ఆవిష్కరణల రంగంలో భారత్ ఒక ప్రపంచ స్థాయి నాయకుడిగా నిలుస్తోందని, అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలకు మార్గదర్శకంగా ఉందని ఆయన కొనియా డారు. భారత పరిష్కారాలు

2 లో..

## కొత్త పథకానికి కూటమి సర్కార్ శ్రీకారం



- ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు
- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా నేడు ప్రారంభం
- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

మనగళం, కర్నూలు సిటీ : కూటమి సర్కార్ సంక్షేమం దిశగా మరో అడుగు వేసిందని, డ్రైవర్ల సంక్షేమం కోసం 'ఆటో డ్రైవర్ సేవలో...' పథకానికి శ్రీకారం చుట్టనున్నట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్

2 లో..

## ప్రతి వ్యక్తిలో దేశభక్తి నిర్మాణం కావాలి

- అనంతపురం విభాగ్ ప్రచారక్ లక్ష్మణ్





మనగళం, అనంతపురం : ప్రతి వ్యక్తిలో దేశభక్తి నిర్మాణం కావాలని, అందుకోసం ఒకే ఆశయంతో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అని అనంతపురం విభాగ్ ప్రచారక్ లక్ష్మణ్ జీ అన్నారు. మండల కేంద్రమైన కలసపాడు లోని శ్రీ మహా లంకాలమ్మ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఆ సంస్థ శతాబ్ధి వేడుకల సందర్భంగా గణవేష ధారులైన స్వయం సేవకులకు వారు మార్గదర్శనం చేశారు. దేశ భక్తిలేని సమాజం అడుగడుగునా పరాభవాలకు గురవుతుందని, దేశంలోని ప్రతి వ్యక్తి స్వాభిమానంతో జీవించాలని, తరతరాల యుగయుగాల వారసత్వానికి ప్రతినిధులమనే స్పృహను కలిగిఉం డాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చెముదూరు వీరస్వామి, శ్రీ మహా అంకాలమ్మ దేవస్థానం అభివృద్ధి మండలి అధ్యక్షులు, సంఘ మండల ప్రముఖ్ మాజీ సైనికులు

2 లో..

## కాశ్మీర్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన టీజీ



మనగళం, కర్నూలు సిటీ : నగరంలోని ఎగ్జిబిషన్ మైదానంలో లో ఏర్పాటుచేసిన కాశ్మీర్ ఎగ్జిబిషన్ ను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. కర్నూల్ పార్లమెం టు సభ్యులు బస్తిపాటి నాగరాజు, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఇల్లూరు లక్ష్మయ్య, మైనా ర్టీ నాయకులు నౌషాద్, కార్పొరేటర్ పరమేష్, ఎగ్జిబిషన్ నిర్వాహకులు కస్తూరి వెంకటేశ్వర్లుతో కలిసి టీజీ వెంకటేష్ కాశ్మీర్ ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ ప్రత్యేకతలను నిర్వాహకులు వారికి వివరించారు. అనంతరం టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కర్నూల్ నగరంలో అందరినీ ఆకట్టుకునేలా కాశ్మీర్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. ఈ ఎగ్జిబిషన్

2 లో..

## ప్రధాని నరేంద్ర మోదీ నా స్నేహితుడు



- భారత్‌పై అమెరికా ఒత్తిడిని తీవ్రంగా విమర్శించిన రష్యా అధ్యక్షుడు
- భారత్ ఎన్నటికీ తలవంచదని, అవమానాన్ని సహించదని స్పష్టీకరణ

మన గళం డెస్క్ : రష్యాతో ఇంధన వాణిజ్యం తగ్గించుకోవాలంటూ భారత్‌పై అమెరికా తెస్తున్న ఒత్తిడిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భారత్ ఎన్నటికీ బయటి శక్తుల ఒత్తిళ్లకు తలొగ్గదని, అలాంటి అవమానాన్ని ఎప్పటికీ సహించదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో అమెరికా వెనక్కి తగ్గకపోతే ఆ దేశ ఆర్థిక వ్యవస్థకే భారీ నష్టం తప్పదని గట్టిగా హెచ్చరించారు. రష్యాలోని సోచి నగరంలో జరిగిన వాల్డాయ్ అంతర్జాతీయ చర్చా వేదికలో పుతిన్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశానికి భారత్ సహా 140 దేశాల నుంచి భద్రతా, భౌగోళిక

2 లో..

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక



## ప్రతి వ్యక్తిలో దేశభక్తి నిర్మాణం కావాలి



తిమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, గృహసంపర్క ప్రముఖ్ అక్కిశెట్టి శ్రీనివా సులు, ఖండ పర్యావరణ ప్రముఖ్ మీసాల రామలక్ష్మయ్య, ఖండ సమరసతా సేవా ప్రముఖ్ మేకల ప్రసాద్, సంగమండల సహప్రముఖ్ పీరారెడ్డి, సేవాప్రముఖ్ యు. చెన్నయ్య, సంఘ మండల ప్రచార ప్రముఖ్ వాసు, సంగమండల సహా సేవ ప్రముఖ దామిరెడ్డి పోలిరెడ్డి, రామకోటి, స్వయం సేవకులు, పెద్ద సంఖ్యలో పురప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలకు భారత్ దారిచూపుతోంది

ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను మెరుగుపరిచే శక్తిని కలిగి ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. అమెరికాలోని సియాటిల్‌లో భారత కాన్సులేట్ జనరల్, బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ సంయుక్తంగా మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా ఓ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి హాజరైన బిల్ గేట్స్ మాట్లాడుతూ... "ఈ రోజు భారత్ ఆవిష్కరణల్లో గ్లోబల్ లీడర్‌గా ఉంది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను కాపాడి, మెరుగుపరిచే పరిష్కారాలను అందిస్తోంది. 'వికసిత భారత్ 2047' లక్ష్య సాధనలో భారత్‌తో మా భాగస్వామ్యం కొనసాగుతుందని ఆశిస్తున్నాం" అని తెలిపారు. గాంధీజీ ఆశయాలైన సమానత్వం, గౌరవం తమ ఫౌండేషన్ పనికి పునాది వంటివని గేట్స్ పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భారతీయ సంస్కృతి, కళలు, సంప్రదాయ వంటకాలను ప్రదర్శించారు. వాషింగ్టన్, సియాటిల్ నగర ప్రభుత్వాల నుంచి సీనియర్ నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో 'ప్రస్తుత ప్రపంచంలో గాంధీ విలువల ప్రాముఖ్యత' అనే అంశంపై యూఎస్ గ్లోబల్ సెక్యూరిటీ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షుడు జొనాథన్ గ్రానోఫ్ ప్రత్యేక ప్రసంగం చేశారు. అంతకుముందు, బెల్వ్యూ పబ్లిక్ లైబ్రరీ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి, సియాటిల్ సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. వాషింగ్టన్ స్టేట్ సెనేటర్ వందనా స్లాటర్ పుష్పాంజలి ఘటించారు. సియాటిల్, బెల్వ్యూ నగరాల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భారత-అమెరికన్ సమాజం పాల్గొంది. ఈ సందర్భంగా చిన్నారులు గాంధీజీకి ఇష్టమైన భజన గీతాలను ఆలపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని భారత కాన్సులేట్ కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది.

## ప్రధాని నరేంద్ర మోదీ నా స్నేహితుడు

రాజకీయ నిపుణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ "భారత్‌తో మాకు ఎలాంటి సమస్యలు లేవు, ఎటువంటి ఉద్రిక్తతలు తలెత్తలేదు. ప్రధాని నరేంద్ర మోదీ నా స్నేహితుడు. ఆయన నాయకత్వంలో భారత్ ఎవరి ఒత్తిళ్లకూ లొంగదు. అమెరికా మాట విని రష్యా నుంచి ఇంధనం కొనడం ఆపేస్తే భారత్ దాదాపు 9 నుంచి 10 బిలియన్ డాలర్ల వరకు నష్టపోవాల్సి వస్తుంది" అని వివరించారు. అమెరికా చర్యలు ఆ దేశానికే నష్టం కలిగిస్తాయని పుతిన్ హెచ్చరించారు. రష్యా వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలు విధిస్తే, ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగిపోతాయని అన్నారు. ఇది అమెరికా ఫెడరల్ రిజర్వ్‌పై ఒత్తిడి పెంచి, వడ్డీ రేట్లను అధికంగా ఉంచేలా చేస్తుందని, తద్వారా అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగిస్తుందని విశ్లేషించారు.


**– వాణిజ్య లోటుపై హామీ**

భారత్ భారీగా ముడి చమురును దిగుమతి చేసుకోవడం వల్ల ఏర్పడిన వాణిజ్య అసమతుల్యతను సరిచేసేందుకు చర్యలు తీసుకుంటామని పుతిన్ హామీ ఇచ్చారు. "భారత్ నుంచి వ్యవసాయ ఉత్పత్తులు, ఔషధాలను అధికంగా కొనుగోలు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నాం" అని ఆయన తెలిపారు. డిసెంబర్ నెలలో జరగనున్న తన భారత పర్యటన కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు పుతిన్ పేర్కొన్నారు.

**– అమెరికా ద్వంద్వ నీతిపై విమర్శ**

ఇదే సమయంలో అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ నీతిని పుతిన్ ఎండగట్టారు. "అణు విద్యుత్ కోసం అమెరికాకు పెద్ద మొత్తంలో ఇంధనం అవసరం. వారికి యురేనియం సరఫరా చేస్తున్న దేశాల్లో రష్యా రెండో స్థానంలో ఉంది. ఓ వైపు మా నుంచి యురేనియం కొనుగోలు చేస్తూ, మరోవైపు ఇంధన వాణిజ్యం విషయంలో భారత్‌పై ఒత్తిడి తేవడం అమెరికా ద్వంద్వ వైఖరికి నిదర్శనం" అని ఆయన విమర్శించారు.

## ఏపీ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల



మన గళం, అమరావతి : ప్రథమ, ద్వితీయ పరీక్షల షెడ్యూల్‌ను ఏపీ ఇంటర్ బోర్డు శుక్రవారం విడుదల చేసింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 23వ తేదీన ప్రారంభమై.. మార్చి 24వ తేదీ వరకు జరగనున్నాయి. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 24 నుంచి మార్చి 23వ తేదీ వరకు జరుగుతాయి. జనవరి 21వ తేదీన ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్ష ఉంటుంది. జనవరి 23వ తేదీన పర్యావరణ పరిరక్షణ పరీక్ష నిర్వహిస్తుంది. ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు చేపట్టనుంది. జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఒకేషనల్ కోర్సులకు ప్రాక్టికల్స్ నిర్వహిస్తుంది. ఫిబ్రవరి 13వ తేదీన సమగ్ర శిక్షా ఒకేషనల్ ట్రేడ్ పరీక్ష నిర్వహిస్తుంది. ఈ మేరకు ఇంటర్ బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది.

# పెరిగిన ఆధార్ అప్‌డేట్ సర్వీస్ ఛార్జెస్




ఇంటి చిరునామాలు మారుతుండడంతో అటు అధికారులు, ఇటు ఆధార్ కార్డుదారులు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో మనం ఎప్పటికప్పుడు ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆధార్‌లో మార్పులు, చేర్పులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఎప్పటికప్పుడు అవకాశం కల్పిస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆధార్ అప్ డేట్ సర్వీసు ఛార్జీలను ఉడాయ్ తాజాగా సవరించింది. పెరిగిన ఛార్జీలు అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వచ్చాయి. ఇవి సెప్టెంబర్ 30, 2028 వరకు చెల్లుబాటు అవుతాయి. సర్వీసును బట్టి ఛార్జెస్‌లో మార్పులు ఉంటాయి.

**– ఉడాయ్ సవరించిన ఆ సర్వీసు ఛార్జీలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..**

డెమోగ్రాఫిక్ అప్‌డేట్స్.. పేరు, చిరునామా, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ లేదా ఇమెయిల్ వివరాల అప్‌డేట్‌కు రూ. 75 ఖర్చవుతుంది. గతంలో ఇది రూ. 50గా ఉండేది.

బయోమెట్రిక్ అప్‌డేట్.. ఫింగర్ ప్రింట్, ఐరిస్, ఫోటో వంటివి అప్ డేట్ చేసుకోవాలంటే ఇకపై రూ.125 చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకూ ఇది రూ.100గా ఉండేది. ఇది 2028 అక్టోబర్ 1 తర్వాత రూ.150కి పెరగనుంది.

మై ఆధార్ పోర్టల్ ద్వారా డాక్యుమెంట్ అప్‌డేట్ జూన్ 14, 2026 వరకు ఉచితంగా చేసుకోవచ్చు. అదే నమోదు కేంద్రాల్లో అయితే రూ.75 ఖర్చవుతుంది. గతంలో ఇది రూ.50 గా ఉండేది. అలాగే ఆధార్ ప్రింటవుట్ పొందడానికి రూ. 40 ఖర్చవుతుంది.

5 నుంచి 7 ఏళ్ల పిల్లలకు బయోమెట్రిక్ అప్‌డేట్‌ను ఉచితంగా చేసుకోవచ్చు. ఆ పైన 15 నుంచి 17 ఏళ్ల పిల్లలకు ఒకసారి ఫ్రీ. 7 నుంచి15 సంవత్సరాల వయస్సు పిల్లలకు సాధారణంగా రూ. 125 వసూలు చేస్తారు. కానీ, ఈ ఛార్జీని సెప్టెంబర్ 30, 2026 వరకు మాఫీ చేశారు.

హోమ్ సర్వీస్.. ఆధార్ సెంటర్లకు వెళ్లలేని వారు ఇంటి వద్దే ఆ సేవలు పొందొచ్చు. అయితే, హోమ్ సర్వీస్‌కు రూ. 700 చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఛార్జీ కేవలం ఇంటికొచ్చి సర్వీస్ అందిస్తున్నందుకు మాత్రమే. డెమోగ్రాఫిక్, బయోమెట్రిక్ అప్‌డేట్స్‌కు సెపరేట్‌గా ఛార్జెస్ ఉంటాయి.

# కొత్త పథకానికి కూటమి సర్కార్ శ్రీకారం

డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. శుక్రవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఓ ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలోని సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించిందన్నారు. ఈ పథకం కింద అర్హులైన డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున ఉమ్మడి ప్రభుత్వం ఇవ్వనుందని, ఈ పథకాన్ని శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో శనివారం ఉదయం 11 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ హాజరుకానున్నారన్నారు. 2.90 లక్షల మందికి రూ.436 కోట్ల లబ్ధిచేకూరుతుందని, సొంత ఆటో, క్యాబ్ కలిగి వాటిపై ఆధారపడి జీవిస్తున్న వారి కోసం రూపొందించిన ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది లబ్ధిదారులను అర్హులుగా ప్రభుత్వం గుర్తించిందన్నారు. వీరి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.436 కోట్లను కేటాయించిందని, ఈ నిధులను నేరుగా డ్రైవర్ల ఖాతాలో ప్రభుత్వం జమ చేయనుందని చెప్పారు. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు కేవలం ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇచ్చిందని, కానీ కూటమి ప్రభుత్వం గత పాలకులకంటే 50 శాతం అదనంగా రూ.15 వేలు ఇస్తోందన్నారు. అలాగే గత ప్రభుత్వం ఈ పథకానికి కేవలం 2,61,516 మందిని మాత్రమే అర్హులుగా గుర్తించి రూ.261.51 కోట్లే ఖర్చు పెట్టిందని, గత ప్రభుత్వంతో పోల్చుకుంటే కూటమి ప్రభుత్వంలో లబ్ధిదారులు సుమారు 30 వేల మంది పెరిగారని, అలాగే డ్రైవర్లకు రూ.175 కోట్లు అదనంగా లబ్ధి చేకూరుతోందని తెలిపారు. ఉమ్మడి ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకంలో ఆటో డ్రైవర్లు 2,25,621 మంది, త్రీ వీలర్ ప్యాసింజర్ వాహనాల డ్రైవర్లు 38,576 మంది, మోటార్ క్యాబ్ డ్రైవర్లు 20,072 మంది, మ్యాక్సి క్యాబ్ డ్రైవర్లు 6,400 మంది ఉన్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. విశాఖపట్నం జిల్లాలో అత్యధికంగా 22,955 మంది డ్రైవర్లకు లబ్ధి కలగనుందని, హామీ ఇవ్వకున్నా డ్రైవర్లకు లబ్ధి వాస్తవంగా చూస్తే ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు అనే కార్యక్రమం టీడీపీ పార్టీ మేనిఫెస్టోలో చెప్పలేదన్నారు. అయితే స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలు నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు సాయం అందించాలనే ఉద్దేశ్యంతో సీఎం నారా చంద్రబాబు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభిస్తోందన్నారు. ఏ ఒక్క లబ్ధిదారు నష్టపోకూడదని సీఎం స్పష్టం చేయడంతో గతానికంటే ఆర్థిక సాయం పెరగడంతో పాటు.. లబ్ధిదారుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందన్నారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం వచ్చాక వాహనదారులకు మేలు కలిగించేలా పనులు చేపట్టిందని, గత ప్రభుత్వంలో ఉన్న రోడ్ల దుస్థితి కారణంగా ఆటో డ్రైవర్లు, వాహనదారులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. గుంతల రోడ్ల కారణంగా ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతినేవని, వీటి రిపేర్ల ఖర్చు తడిసిమోపెడు అయ్యేదని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ సమస్య నుంచి గట్టెక్కించిందని, రూ.1,000కోట్లు ఖర్చు చేసి రోడ్ల మరమ్మతులు చేపట్టి సాఫీగా ప్రయాణం సాగేలా చేసిందని, అంతేకాకుండా పాతవాహనాలపై గత ప్రభుత్వం భారీగా వేసిన గ్రీన్ ట్యాక్స్‌ను కుదించిందని గుర్తు చేశారు. నాడు రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్ ను రూ.3 వేలకు తగ్గించి వాహనదారులకు పెద్దమొత్తంలో ఉపశమనం కలిగించిందని, దీంతో ఆటోలు, క్యాబ్ లపై పెద్ద ఎత్తున భారం తొలగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం అందేలా చేయాలని అధికారులకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయన్నారు. అర్హత ఉండి కూడా జాబితాలో పేరు లేకుంటే వారి సమస్యను పరిష్కరించిన వెంటనే లబ్ధిదారుల జాబితాలో చేర్చేందుకు ఏర్పాట్లు చేశారన్నారు. దీని కోసం ప్రత్యేకంగా ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రభుత్వం ఓ వ్యవస్థను ఏర్పాటు చేసిందని, వాట్సాప్ ద్వారా ఒక ప్రత్యేక గ్రీవెన్స్ హ్యాండ్లింగ్ సిస్టమ్‌ను కూడా అందుబాటులోకి తెచ్చిందని చెప్పారు. లబ్ధిదారులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్‌లో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసిందని ఎంపీ వివరించారు.

# కాశ్మీర్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన టీజీ

ను సందర్శించే ప్రజలు కాశ్మీర్ లో ఉన్న అందాలను ఆస్వాదించవచ్చని తెలియజేశారు. ఇక్కడ సెల్ఫీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఇది కర్నూలు కొత్తదనాన్ని తీసుకువస్తుందన్నారు. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారని, ముఖ్యంగా కర్నూల్ పరిసర ప్రాంతాల్లో పారిశ్రామిక విప్లవం జరుగుతుందని చెప్పారు. అనంతరం కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కర్నూల్ నగరంలో ప్రజలను ఆకట్టుకునేలా కాశ్మీర్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ ఎగ్జిబిషన్ ను ప్రతి ఒక్కరు సందర్శించి ఆహ్లాదాన్ని పొందాలని కోరారు. అనంతరం ఎగ్జిబిషన్ నిర్వాహకులు కస్తూరి వెంకటేశ్వర్లు ఎగ్జిబిషన్ ప్రత్యేకతలను వివరించారు.

# చిత్తూరు గ్యాంగ్ రేప్ నిందితులను రోడ్డుపై ఊరేగిస్తూ కోర్టుకు

## – ప్రియుడి ముందే మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితులు అరెస్టు

మన గళం, అమరావతి : చిత్తూరు జిల్లా మూరకంబట్టులో ప్రియుడి ముందే మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ముగ్గురు నిందితులు కిశోర్, మహేశ్, హేమంత్‌ను శుక్రవారం నాడు పోలీసులు కోర్టు ఎదుట హాజరుపరిచారు. ఈ సందర్భంగా నిందితులకు బేడీలు వేసి పోలీస్ స్టేషన్ నుంచి కోర్టు వరకు దాదాపు కిలోమీటర్ మేర నడిపించి తీసుకెళ్లారు. ఈ క్రమంలో ప్రజలు వారికి శాపనార్థాలు పెడుతూ, తిట్టారు. కాగా, నిందితులపై పోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, రాబరీ, హత్యాయత్నం, కిడ్నాప్ కింద పోలీసులు కేసులు నమోదు చేశారు.

వివరాల్లోకి వెళ్తే.. చిత్తూరు జిల్లా మూరకంబట్టు సమీపంలోని నగరవనంలో ప్రేమికులు, సామాన్య ప్రజలు సేద తీరుతుంటారు. ఇలా గత నెల 25న ఓ ప్రేమికుల జంట సరదాగా మాట్లాడుకునేందుకు నగరవనం వచ్చారు. అయితే వీరిని టీడీపీ కార్యకర్తలైన ముగ్గురు యువకులు హేమంత్, మహేశ్, కిశోర్ టార్గెట్ చేశారు. ఆ ప్రేమ జంట వద్దకు వెళ్లిన యువకులు తమను ఫారెస్ట్ సిబ్బందిగా పరిచయం చేసుకున్నారు. ఆ ప్రేమ జంట సన్నిహితంగా ఉన్న ఫొటోలు, వీడియోలు తీసి వాళ్ల తల్లిదండ్రులకు పంపిస్తామని బెదిరించారు.

ఆ ముగ్గురులో ఒకరు ప్రేమజంటలోని అబ్బాయిని "మా మేడమ్ మిమ్మల్ని పిలుచుకురమ్మన్నారని" దూరంగా పిలుచుకొని వెళ్లగా మరో ఇద్దరు ఆ మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టారు. ఆ అమ్మాయి కేకలు వేయగా ఒకడు నోరు నొక్కి పట్టుకోగా , మరొకడు అత్యాచారం చేశాడు. ఇలా ముగ్గురు మార్చి మార్చి ఆ బాలికను రేప్ చేశారు. అక్కడి నుంచి వెళ్లే సమయంలో బాలుడి మెడలోని గోల్డ్ చైన్ను లాక్కెళ్లిపోయారు. ఈ విషయాన్ని ప్రేమజంట తమ కుటుంబసభ్యులకు చెప్పారు. దీంతో బాలిక స్వగ్రామం బండపల్లి వారికి తెలిసి నగరవనం దగ్గర కాపుకాశారు. నిన్న మధ్యాహ్నం ఆ కామాంధులను గుర్తించి ఆ ముగ్గురికి దేహశుద్ధి చేయగా ఒకడు తప్పించుకొని పారిపోయాడు. మిగిలిన ఇద్దరిని చిత్తూరు తాలూకా పోలీసులకు అప్పగించారు. కాగా మిగిలిన నిందితుడిని కూడా నిన్న గుడిపాల రోడ్డులో అరెస్టు చేశారు. కాగా, నిందితుప్రి ప్రేమికులు కనిపిస్తే వారిని వీడియోలు, ఫొటోలు తీసి బెదిరించేవారని పోలీసులు తెలిపారు. ప్రేమికుల నుంచి డబ్బు, నగదు తీసుకుని వేధించేవారని.. అమ్మాయిలను శారీరకంగా కూడా అనుభవించేవారని పేర్కొన్నారు. కానీ.. నిందితులు టీడీపీకి చెందిన వారే కావడంతో రాజీ కోసం టీడీపీ కార్పొరేటర్ నవీన్ కుమార్ రంగంలోకి దిగి బెదిరింపులకి దిగాడు. దాంతో బాలిక తల్లిదండ్రులు కేసు పెట్టేందుకు వెనకడుగు వేశారు. ఈ సాకుతో పోలీసులు చేతులు దులుపుకునేందుకు యత్నించారు. అయితే ఈ విషయం సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో బాధితురాలి ఇంటికెళ్లిన పోలీసులు ఆమె స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. అనంతరం ఆమెను చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలోని వన్ స్టాఫ్ సెంటర్ తరలించారు. బాధితురాలు మైనర్ కావడంతో గ్యాంగ్ రేప్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతో పాటు పోక్సో కేసు పెట్టారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని చిత్తూరు డీఎస్పీ సాయినాథ్ తెలిపారు. ఈ కేసుకు రాజకీయ రంగులు పులమొద్దని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేయవద్దని కోరారు.

# కర్రల సమరంలో ఇద్దరు మృతి

**– వంద మందికి గాయాలు..కొందరి పరిస్థితి విషమం**

మనగళం, కర్నూలు టౌన్ : కర్నూలు జిల్లా హొళగుంద మండలం దేవరగట్టు మాళ మల్లేశ్వరస్వామి బన్ని జైత్రయాత్రలో అర్థరాత్రి హింస చెలరేగింది. రెండు వర్గాలు కర్రలతో తలపడటంతో ఇద్దరు భక్తులు మృతి చెందారు. గట్టులో గురువారం అర్ధరాత్రి మాళ మల్లేశ్వరస్వామి వివాహం అనంతరం ఊరేగింపు జరిగింది. దేవతామూర్తులను తీసుకెళ్లేందుకు రెండు వర్గాలు పోటీ పడ్డాయి. ఈ క్రమంలో కర్రలతో దాడులు చేసుకోగా.. ఇద్దరు భక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి పైగా గాయపడ్డారు. వారిలో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. పలుగురికి తలలు పగిలాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆదోని ఆస్పత్రికి తరలించారు. ఈ ఉత్సవాతలకు దాదాపు 800 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అయినా ఇలాంటి ఘటనలు చేసుకున్నాయి.

# ఆస్పిరేషనల్ బ్లాక్ ల అభివృద్ధికి కృషి చేయండి



**– నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రమణ్యం**

మనగళం, కర్నూలు : జిల్లాలలో గుర్తించబడిన ఆస్పిరేషనల్ బ్లాక్ ల అభివృద్ధి కృషి చేయాలని నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రమణ్యం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఢిల్లీ నీతి ఆయోగ్ కార్యాలయం నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీ.ఈ.వో మాట్లాడుతూ ఎంపవర్ కమిటీ నిర్ణయం మేరకు చిప్పగిరి ఆస్పిరేషనల్ బ్లాక్ కు కేటాయించిన రూ. 1కోటి 50 లక్షలతో అభివృద్ధి పనులను చేపట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.

అభివృద్ధి పనులు పూర్తి కావాలి: నిర్దేశించిన వ్యవధిలో చిప్పగిరి మండలంలో అభివృద్ధి పనులు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి అధికారులను ఆదేశించారు. నీతి ఆయోగ్ ద్వారా చిప్పగిరి ఆస్పిరేషనల్ బ్లాక్ కు రూ. 1.50 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. అంగన్వాడీల అభివృద్ధికి రూ. 35 లక్షలు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ద్వారా అభివృద్ధి పనులకు రూ. 95 లక్షలు, పాఠశాలల అభివృద్ధికి రూ. 20 లక్షలతో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ భారతి , జడ్పీ సీఈఓ నాసర రెడ్డి, డిపిఓ భాస్కర్, హౌసింగ్ పీడీ చిరంజీవి, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి శ్రీనివాసులు,ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ మనోహర్, డీఈవో శామ్యూల్ పాల్, ,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ భాస్కర్, ఐ సి డి ఎస్ పిడి విజయ, ఎల్డిఎం రామచంద్రరావు , డిడి గ్రౌండ్ వాటర్ సన్నన్న, జిల్లా అస్పిరేషనల్ బ్లాక్స్ మండల కోఆర్డినేటర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ కార్యాలయానికి కుర్చీలు విరాళం



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : ప్రజా గళం వినిపించేందుకు ప్రెస్ క్లబ్ కార్యాలయం ఎంతో అవసరమని డాక్యుమెంటర్స్ అసోసియేషన్ నగర అధ్యక్షులు చందు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన ప్రెస్ క్లబ్ కార్యాలయానికి వచ్చి 12 కుర్చీలను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు కృషి చేసిన అధ్యక్షులు సత్యనారాయణ గుప్తకు ఎంతో రుణపడి ఉన్నామని తెలిపారు. కర్నూలు నగరంలో ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, వివిధ వర్గాల వారు తమ సమస్యను ప్రభుత్వానికి చెప్పుకునేందుకు వేదిక లేకపోవడం బాధాకర విషయం అన్నారు. సంకల్పం మంచిది కావడంతో గుప్త ఆధ్వర్యంలో ప్రెస్క్లబ్ ఏర్పాటు కావడం అభినందనీయమన్నారు. కర్నూల్ లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసినట్టు సోషల్ మీడియా ద్వారా గతంలో విన్నామని, కార్యాలయం ఏర్పాటు కు ఈనాడు పునాది పడిందన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ కార్యాలయానికి సౌకర్యాలను కల్పించేందుకు దాతలు ముందుకు రావడం ముఖ్యంగా స్వచ్ఛందంగా రావడం అభినందనీయమన్నారు. ఎన్ని అవంతరాలు వచ్చినా ఇబ్బందులు ఉన్న లక్ష్యం నెరవేరేందుకు త్వరలో మంచి రోజులు రానున్నాయన్నారు. ప్రభుత్వ సహకారం కూడా ఎంతో అవసరమని, దీనిపై ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించడం (పంపించడం) జరిగిందన్నారు. ప్రెస్ క్లబ్ కావాల్సిన అన్ని అంగులను ఏర్పాటు చేసుకొని కార్యాలయం ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. జిల్లా యంత్రాంగం కూడా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో సీనియర్ ఫొటోగ్రాఫర్ కరణ్, పాత్రికేయుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# బన్నీ ఉత్సవం విషాధకరంగా ముగియడం బాధాకరం



మనగళం, కర్నూలు సిటీ : దేవరగట్టులో జరిగిన మాళమల్లేశ్వర స్వామి బన్నీ ఉత్సవంలో ఇద్దరు భక్తులు మరణించడంతో పాటు, వంద మందికి పైగా గాయపడటం పై ఎంపీ బస్తిపాటి నాగరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటన పై అధికారులతో మాట్లాడిన ఆయన...గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. స్వామి జైత్ర యాత్ర విషాధకరంగా ముగియడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని ఆయన తెలిపారు.

# నేటి నుంచి రాష్ట్ర స్థాయి డ్రాగన్ బోట్ పోటీలు

మనగళం, కర్నూలు సిటీ : రాష్ట్ర స్థాయి డ్రాగన్ బోట్ పోటీలు 4,5 వ తేదీలలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సంఘం కార్యదర్శి అవినాష్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ డ్రాగన్ బోట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిటీ ఫారెస్ట్ వద్ద ఉన్న చెరువులో ఈ పోటీలు జూనియర్స్, సీనియర్ స్త్రీ, పురుషుల విభాగంలో నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు సంబంధించి ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. సుమారు 7 జిల్లాల వరకు 80 మందికి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు ఆయన వివరించారు.

# రాష్ట్ర సాఫ్ట్ బాల్ పోటీలో ప్రతిభ చాటాలి



మనగళం, కర్నూలు సిటీ : రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా జట్లు ప్రతిభ చాటాలని సోహైల్ ఎలక్ట్రికల్స్ అధినేత సోహైల్ ఆకాంక్షించారు. గురువారం స్థానిక ఏ క్యాంపు మాంటిస్సోరి స్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన క్రీడా దుస్తుల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సాఫ్ట్ బాల్ క్రీడాకారులు వివిధ విభాగాలలో రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలో ప్రతిభను కనబరుస్తూ జాతీయ పోటీలకు ఎఎంపికై పథకాలు సాధించటంపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఈ నెల 4 నుంచి 6 వరకు విశాఖపట్నం నర్సీపట్నం జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలోను ప్రతిభను కనపరిచి పతకాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ జిల్లా సాఫ్ట్ బాల్ సంఘం కార్యదర్శి విజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ ఉమా మహేశ్వరి,ట్రాఫిక్ కానిస్టేబుల్ సమీనా బేగం, కోచ్ లు పర్వీజ్, గౌతమ్, కళ్యాణి సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు మేలు






**– పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి**

మనగళం, కల్లూరు : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలు పేద, మధ్య తరగతి ప్రజలతోపాటు రైతులకు ఎంతో మేలు జరుతుందని పాణ్యం ఎమ్మెల్యే చరిత రెడ్డి తెలిపారు. కల్లూరు అర్బన్ 28 వ వార్డ్ లక్ష్మీపురం గ్రామంలో రైతులు, ఎన్డీఏ కూటమి నేతలు చేపట్టిన ట్రాక్టర్ల ర్యాలీని జిల్లా కలెక్టర్ డా ఏ సిరితో కలసి ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కార్యక్రమంతో ఏ ఏ వస్తువుల ధరల ఎంత తగ్గాయి తద్వారా ప్రజలు పొందే లబ్ధిని ప్రజలకు వివరించి కరపత్రాలను అందజేశారు. అనంతరం ఏఏ వ్యవసాయ యంత్రా పరికరాలపై ఎంత జీఎస్టీ తగ్గిందో అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన స్టాల్ ను సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరేలా అమలు చేస్తోందని ఆయన తెలిపారు. 18% నుండి 5%కి తగ్గిన జీఎస్టీ వల్ల వాహనాలు, వ్యవసాయ పరికరాలు, మందులు, విద్యుత్ వస్తువులు, నిత్యావసరాలు వంటి అనేక రంగాల్లో ప్రజలకు భారీ ఆదా కలుగుతోందని అన్నారు. ఈ గ్రామం లో తాగునీటి సమస్య తో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు, ఆ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎస్సీ కాలని లోని శ్మశాన వాటికకు పోయే దారిలోని కాలువ బ్రిడ్జి బండ కుంగిపోయిందని గ్రామస్తులు నా దృష్టికి తీసుకొచ్చారని, మరమ్మత్తులు చేయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, రాష్ట విద్యా, ఇంస్ట్రాష్ట్రక్చర్ డైరెక్టర్ అడ్వకేట్ జి నాగముని, సొసైటీ చైర్మన్ లు ఇవి రమణ, దేవళం కాటి శేఖర్,గ్రామ నాయకులు మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ ఆకెపోగు వెంకట స్వామి, రాధాకృష్ణ రెడ్డి, రామి రెడ్డి,శివ, మారెన్న,శేఖర్ కల్యాణ్, మురళి, తడకనపల్లి సర్పంచ్ సహారా బీ, మాజీ ఎంపీపీ వాకటి మాధేష్, జనసైనికులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో రైతులకు ప్రయోజనం



**– జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : జీఎస్టీ పన్నుల తగ్గింపులో భాగంగా ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ పరికరాల ధరలు తగ్గడం వల్ల రైతులకు ప్రయోజనం కలుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు జీఎస్టీ పన్నుల తగ్గింపు పై నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ట్రాక్టర్లు, వ్యవసాయ ఉపకరణాలపై జీఎస్టీ పన్నుల తగ్గింపుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు ప్రయోజనం కల్గించే విధంగా జీఎస్టీ పన్నుల తగ్గింపు జరిగిందన్నారు. అందులో భాగంగా ప్రజలకు జీఎస్టీ పన్నుల తగ్గింపుపై అవగాహన కల్పిస్తున్నారు. నిత్యావసర సరుకులతో పాటు వ్యవసాయ పరికరాలు, కార్లు, బైక్, ట్రాక్టర్ ల మీద కూడా జీఎస్టీ పన్నులు తగ్గాయన్నారు. దుకాణదారులు పాత రేట్లకు అమ్మితే అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. నిత్యావసర సరుకులకు సంబంధించి జీఎస్టీ పన్ను తగ్గించడంతో ప్రతి నెల కుటుంబానికి వెయ్యి రూపాయలు ఆదా అవుతుందన్నారు. షాపింగ్ కి వెళ్ళిన సమయంలో వస్తువులు పాత రేట్లకు అమ్ముతున్నారా? కొత్త రేట్లకు అమ్ముతున్నారా? అనే విషయాన్ని పరిశీలించుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. హెల్త్ ఇన్సూరెన్స్ మీద కూడా జీఎస్టీ పన్ను తగ్గించారని, ప్రజలందరూ హెల్త్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతులు వారి పొలాలలో మొత్తం ఒకటే పంట వేయకుండా వేరువేరు పంటలు వెయ్యాలని కలెక్టర్ రైతులకు సూచించారు. ఈ సందర్భంగా రైతులు పంట మార్పిడి చేసుకోవాలని, ఒకటే పంట వేయకుండా రెండు,మూడు రకాల పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా పురుగుమందులు ఎక్కువగా వాడకుండా సహజ వ్యవసాయం చేయాలని కలెక్టర్ రైతులకు సూచించారు. లైవ్ స్టాక్ మిషన్ కింద లోన్లు తీసుకొని పాడి పశు వులను పెంచుకొని ఆదాయం మరింత పెంచుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు. జిల్లాలో నిరక్షరాస్యత ఎక్కువగా ఉందని, పిల్లలను చదివించాలని కలెక్టర్ ప్రజలకు అవగాహన కల్పించారు. బ్రిడ్జి నిర్మించాలని, డ్రెయిన్లు శుభ్రం చేయించాలని, తదితర సమస్యలు ప్రజలు తన దృష్టికి తీసుకుని వచ్చారని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోజు వారీ ఉపయోగించే చాలా వస్తువులపై జీఎస్టీ పన్నులు తగ్గించాయని తెలిపారు. ఈ సంస్కరణల వల్ల ప్రజలకు చాలా ఆదా అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో జీఎస్టీ పన్నుల తగ్గింపుపై ఏర్పాటుచేసిన వ్యవసాయ పరికరాల ప్రదర్శనా స్టాళ్లను కలెక్టర్, ఎమ్మెల్యే తిలకించారు. కార్యక్రమంలో , జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఏపీ ఎంఐపీ పీడీ శ్రీనివాస్, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ద్రోణాచలం సేవాసమితి ఆధ్వర్యంలో 121వ ఆత్మబంధు అంత్యక్రియ



మన గళండోన్ పట్టణంలోనిరైల్వే స్టేషన్ రోడ్ లో అనాధ వృద్ధ యాచకుడి మృతదేహాన్ని టౌన్ పోలీస్ వారి విజ్ఞప్తి మేరకు ద్రోణాచలం సేవాసమితి వారు ప్రొద్దుటూరు కు చెందిన చరణ్ తేజ్ రెడ్డి ఆర్థిక సహకారంతో హిందూ సాంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ద్రోణాచలం సేవా సైనికులు షాదీఖాన రాజా, తాహేర్ బాషా, కేరళ రఫీ, జాకీర్, ఫోటోగ్రాఫర్ బాబా, షబ్బీర్ మరియు డోన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ ఓబులేసు, ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగి మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# శ్రమజీవుల చెమట చుక్కకూ పట్టం కట్టిన గాయకుడు వాసు



మనగళం, కర్నూలు సిటీ : శ్రమజీవుల చెమట చుక్కకూ పట్టం కట్టిన గాయకుడు, రచయిత ఆర్ ఏ వాసు అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి కొనియాడారు. ఆర్ ఏ. వాసు 9 వ వర్ధంతి సందర్భంగా కర్నూలు 43 వ వార్డు ఇందిరా గాంధీ నగర్ లో ఎం. భాస్కర్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభ నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కష్టజీవులు జీవించే ఇందిరాగాంధీ నగర్ లో పుట్టి పెద్దగా చదువుకో లేకపోయినా పేద ప్రజల కోసం ఎర్రజెండా సీపీఎం పోరాటాలను ప్రజలకు కళ్ళకు కట్టినట్టుగా రచనలు చేసి చైతన్య పరిచారని గుర్తు చేశారు. హమాలి, చేనేత, రజక కార్మికుల కష్టాలను పాట రూపంలో కళ్లకుకట్టినట్లు వివరించారన్నారు. పాటలు ఉన్నంతకాలం వాసు జీవించే ఉంటారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు ఆర్ ఎ.సుజాత,ఆర్ మద్దిలేటి ఎస్ రోశయ్య, అయ్యన్న, విజయ్ కుమార్, ఎం వెంకటేశ్వర్లు, బికే ,రామకృష్ణ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పర్యటనను విజయవంతం చేయాలి

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 16 వ తేదీన జిల్లాలో పర్యటించనున్నట్లు ప్రాథమికంగా సమాచారం అందిన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రధానమంత్రి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి ఇంకా అధికారికంగా షెడ్యూల్ విడుదల కాలేదన్నారు. అయితే ప్రాథమికంగా సమాచారం అందిందని, పర్యటన కు సంబంధించి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి తో పాటు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లాకు రానున్నారని తెలిపారు. నగరంలో ప్రధానమంత్రి నాలుగు వేల మందితో సమావేశం ఉంటుందని, రైతు బజార్ సర్కిల్ నుంచి నంద్యాల చెక్ పోస్ట్ వరకు రోడ్ షో నిర్వహిస్తున్నందున అందుకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నగరంలో సుందరీకరణ, పారిశుద్ధ్యం, రోడ్ల మరమ్మతులు, అవసరం ఉన్న వీధి లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ ను ఆదేశించారు. వీవీఐపీ ప్రయాణించే రూట్ లో బ్యారికేడింగ్, హెలిపాడ్ ల నిర్మాణంపై ఆర్ అండ్ బి ఎస్ ఈ తో చర్చించారు. మీటింగ్ ప్రాంతంలో లెవెలింగ్, ఎగ్జిట్, ఎంట్రీ తదితర ఏర్పాట్లు చేయాలని, మెడికల్ క్యాంప్, హై స్పీడ్ ఇంటర్నెట్ తదితర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.



– జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కాన్వాయ్, ఫుడ్ అరేంజ్మెంట్స్, వీఐపీ లకు వసతి, కంట్రోల్ రూమ్ తదితర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ చిరంజీవి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్,ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను గుర్తించడంలో జాప్యం ఎందుకు?

– నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరంలోని ప్రతి సచివాలయ పరిధిలో ప్లానింగ్ కార్యదర్శిలు, అమినిటీస్, వెల్ఫేర్ కార్యదర్శులతో కలిసి అక్రమ నిర్మాణాలను గుర్తించమని పదేపదే చెప్తున్నప్పటికీ ఎందుకు జాప్యం జరుగుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ భవనంలో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, సిబ్బందితో కలిసి ఓపెన్ ఫోరం కార్యక్రమం నిర్వహించారు. పలువురు అర్జీదారులు తమ సమస్యలను వెల్లడించగా, వాటిపై చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేసి తక్షణ నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సచివాలయ పరిధిలో సంబంధిత ప్లానింగ్ కార్యదర్శి, ఇతర కార్యదర్శుల సహాయంతో గుర్తించిన అక్రమ నిర్మాణాలపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే పనులు ఆదేశించడం జరిగిందని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చెక్‌లిస్ట్ ప్రకారం పత్రాలు ఉన్నాయా? అనే అంశాలను నిశితంగా పరిశీలించాలని సూచించారు. అందుకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలకు వెంటనే నోటీసులు జారీ చేసి, చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) పథకంపై క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్, డీసీసీ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, సిబ్బంది అనంత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బన్ని ఉత్సవాన్ని పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ





మనగళం, కర్నూలు క్రైం : కర్నూలు జిల్లా, హొళగుంద మండలం దేవరగట్టు లో జరిగిన బన్ని ఉత్సవాన్నిఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తో కలిసి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పర్యవేక్షించారు. గురువారం రాత్రి 12 గంటలకు ప్రారంభమైన బన్ని ఉత్సవం శుక్రవారం ఉదయం 7 గంటలకు పూర్తయిందని మీడియా సమావేశంలో ఎస్పీ చెప్పారు. విజయదశమి పండుగ రోజు జరిగే బన్ని ఉత్సవాన్ని సంప్రదాయంగా కొనసాగిందని, ప్రశాంతంగా ముగిసిందన్నారు. భక్తుల భద్రత దృష్ట్యా ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించడానికి వెయ్యి మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామన్నారు. పది డ్రోన్ కెమెరాలను వినియోగించామన్నారు. బన్ని ఉత్సవంలో అనుకోని ఘటన వలన దురదృష్టవశాత్తు ఇద్దరు మృతి చెందారన్నారు. ఒకరు తలకు గాయమై, మరొకరు గుండెపోటుతో చని పోయారన్నారు. ఎవరైనా కావాలనే మనస్పర్ధలతో గాయాలు చేసి ఉంటే అటువంటి వారిని సిసి కెమెరాలలో గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ గ్రామస్తులు ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకురావడంతో బన్ని ఉత్సవం ముగిసిందన్నారు. ఉత్సవంలో 90 మందికి గాయాలు అయ్యాయని, తీవ్రమైన గాయాలైన 25 మందిని మెరుగైన వైద్యం కోసం కర్నూలు, ఆదోని, ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్ , డీఎస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# వైసీపీ మాస్టర్ ప్లాన్ అట్టర్ ఫ్లాప్



– టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర

మనగళం, కర్నూలు సిటీ : ఆంధ్రప్రదేశ్ ను గ్లోబల్ మ్యాప్ పై నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర పేర్కొన్నారు. మొన్న రాష్ట్రాభివృద్ధిలో పాలుపంచుకోవడానికి వచ్చిన టీసీఎస్ ను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు పావులు కదిపారని ఆరోపించారు. టీసీఎస్ స్థాపనకు ప్రభుత్వం ఎకరా 99 పైసలకే భూమి కేటాయిస్తే వైసీపీ హైకోర్టుకి వెళ్ళి చివాట్లు తినిందని గుర్తు చేశారు. నేడు అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా విశాఖకు మరో ప్రపంచ దిగ్గజ సంస్థ గూగు ల్ ను రప్పించడానికి మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని ఐటి శాఖ అహర్నిశలు కష్టపడిందన్నారు. చివరకు 6 బిలియన్ డాలర్లు (రూ.50–55 వేల కోట్లు) పెట్టుబడితో, అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటుకు గూగుల్ సంస్థ ముందుకొచ్చిందన్నారు. భీమిలి నియోజకవర్గం తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు రైతుల నుంచి భూములు సేకరించి 200 ఎకరాలు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మార్కెట్ ధర ప్రకారం ఎకరాకు రూ.17 లక్షలు తొలుత ప్రకటించినా రైతుల విజ్ఞప్తి మేరకు ఎకరాకు మరో రూ.2.55 లక్షలు పెంచి ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని గుర్తు చేశారు. మార్కెట్ ధర రూ.19.55 లక్షలకు అంటే భూసేకరణ చట్టం ప్రకారం 2.5 రెట్లు పరిహారంగా ప్రభుత్వం ఇచ్చేందుకు పెద్ద మనస్సుతో ముందుకు వచ్చిందన్నారు. భూసేకరణకు ఇబ్బందులు తొలగిపోయాయని, త్వరలో గూగుల్ భావిస్తున్న తరుణంలో రైతుల ముసుగులో వైసీపీ నేతలు కోర్టులో కేసులు వేశారని విమర్శించారు. వైసీపీ నేతలు తమ బినామీ పేర్లపై ఉన్న భూమిని కాపాడుకోవడంతో పాటు విశాఖకు గూగుల్ సంస్థ వస్తే రాష్ట్రాభివృద్ధిని ఆపడం ఇక ఎవరి తరం కాదని భావించి అడ్డుకునే ప్రయత్నం మొదలు పెట్టారన్నారు. ఆనందపురం, పద్మనాభం, పెందుర్తి, భీమిలి మండలాల పరిధిలో జగన్ హయాంలోనే కొందరు వైసీపీ నేతలు, వైసీపీ సన్నిహిత ఐఏఎస్ అధికారులు బినామీల పేర్లతో పెద్ద ఎత్తున డీపట్టా భూములు కొనుగోలు చేశారని ఆరోపించారు. ఐదేళ్లు వైసీపీతో అంటకాగి కీలక పోస్టులో పనిచేసిన ఓ ఐఏఎస్ అధికారి కొందరు బినామీలతో 300 ఎకరాల్లో పాగా వేశారని ఆరోపించారు. అదేవిధంగా ఉత్తరాంధ్ర వైసీపీ పెద్దలు కూడా తమ బినామీల పేర్లతో ఎస్సీలకు చెందిన డి పట్టాలు 100 ఎకరాలు కొనుగోలు చేసి ఒప్పందాలు చేసుకున్నారన్నారు. ప్రస్తుతం గూగుల్ సంస్థకు ప్రభుత్వం కేటాయించాలనుకున్న భూమి కూడా అవే కావడంతో వైసీపీ బినామీలు గూగుల్ ను అడ్డుకునేందుకు కోర్టుకెక్కారని తెలిపారు. చనిపోయిన ఓ రైతు పేరుతో కేసు వేయడంతో వైసీపీ కుట్ర బట్టబయలైందని, మాస్టర్ ప్లాన్ అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్నారు. వైసీపీ నేతలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్ని కుట్రలు పన్నినా రాష్ట్ర అభివృద్ధిని ఎవ్వరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు.

# మంత్రి- - - మాజీ ఎమ్మెల్యే వర్గీయుల మధ్య ఘర్షణ







మన గళం కోవెలకుంట్ల : నంద్యాల జిల్లా కోవెలకుంట్ల(మం)కలుగొట్ల లో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వర్గీయుల మధ్య శుక్రవారం ఘర్షణ జరగడం జరిగింది. వివరాల్లోకి వెళితే శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వర్గీయులు అయినా బ్రహ్మం,సుధాకర్ రెడ్డి,గుర్రప్ప,శ్రీను తో పాటు మరో ఇద్దరు మొత్తం 6 మంది పై కత్తులు , కర్రలతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అనుచరులు దాడులు చేశారని వైఎస్ఆర్సిపి నాయకులు తెలియజేయడం జరిగింది. దాడిలో గాయపడిన వైఎస్ఆర్సిపి నాయకులను వైసిపి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వారిలో మనోధైర్యం నింపి ఘర్షణ కు గల కారణాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. సర్పంచ్ ఎన్నికలు దగ్గర కు వస్తుండడంతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రోద్బలంతో తమ వైసిపి నాయకులను భయభ్రాంతులకు గురిచేస్తున్నరని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి మండి పడ్డారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సంపాదకీయం

అష్టపదుల ఐరాస

'మానవాళి చరిత్రలో మున్నెన్నడు లేని రీతిలో మనం ఒక ఉమ్మడి భవితవ్యం ముంగిట ఉన్నాం. మనం కలిసికట్టుగా ఉంటేనే దాన్ని శ్రేయోదాయకంగా చేసుకోగలుగుతాం. ఇందుకు తోడ్పడేందుకే మనకు ఐక్యరాజ్యసమితి ఉన్నది' అని కోఫీ అన్నన్ పాతిక సంవత్సరాల క్రితం ఉద్ఘాటించారు. ఐరాస 80వ వార్షికోత్సవాన్ని జరుపుకోనున్న తరుణంలో ఆ ప్రపంచ సంస్థ ఏడవ ప్రధాన కార్యదర్శి మాటలు విశేష ప్రాసంగికత సంతరించుకున్నాయి. అతి భీకరమైన, అత్యంత వినాశనకరమైన ద్వితీయ ప్రపంచ యుద్ధం (1939%-%45)తో కుదేలయిపోయిన దేశాలు శాంతి, శ్రేయస్సులకై అలమటిస్తున్న సమయంలో అమెరికా నేతృత్వంలో విజ్ఞులు, విద్వత్‌పరులు, రాజనీతిజ్ఞుల దార్శనికతతో ఐక్యరాజ్యసమితి ఉనికిలోకి వచ్చింది. ఎనిమిది దశాబ్దాల ప్రస్థానంలో ప్రపంచ శాంతికి ఇతోధికంగా తోడ్పడడంతో పాటు, యుద్ధ బీభత్సాలు, ప్రాకృతిక విపత్తుల బాధితులకు మానవతాపూర్వక సహాయచర్యలు చేపట్టడంలోను మానవ ఆరోగ్యాన్ని హరించివేస్తున్న అంటువ్యాధులు, ప్రాణాంతక రోగాల నిరోధానికి, పర్యావరణ సమతుల్యత, మానవహక్కుల పరిరక్షణకు, సాంకేతికతల ఆదాన ప్రదానాలకు ఐరాస సార్థకమైన కృషి చేసింది. ప్రత్యేక లక్ష్యాలతో ఏర్పాటైన దాని అనుబంధ సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా వందలాది కోట్ల ప్రజలకు ప్రాణరక్షకాలుగా ఉన్నాయి. మానవాళి భవిష్యత్తుకు ఒక ఆశాజ్యోతిగాప్రభవించిన ఈ సంస్థ ఇప్పుడు కాలం పదఘట్టనల కింద నలిగిపోతోంది. 21 వ శతాబ్ది ప్రపంచ పరిస్థితులకు ఐరాస వ్యవస్థ ముఖ్యంగా భద్రతామండలి అనుగుణంగా లేకపోవడం, గాజా, ఉక్రెయిన్ యుద్ధాలు, సంస్థ వ్యవస్థాపక లక్ష్యాలను అగ్రరాజ్యాలు పూర్తిగా ఉపేక్షించడం మొదలైన ధోరణులతో అంతర్జాతీయ వ్యవహారాలలో ఐరాస ప్రభావశీలత, విశ్వసనీయత కోల్పోతోంది. ఐక్యరాజ్యసమితి ఆవిర్భావంలో కీలక పాత్ర వహించి, దశాబ్దాల పాటు దాని ప్రభావశీలతకు ప్రధాన ఆలంబనగా ఉన్న అమెరికాయే ఇప్పుడు ఈ ప్రపంచ సంస్థ మనుగడ ఇక్కట్లకు కారణమవుతోంది. ఇరవవయో శతాబ్దిలో వివిధ దేశాలలో తలయెత్తిన ఉద్యమాలు సమస్త మానవాళి సంక్షేమాన్ని కాంక్షించాయి. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడుగా ఉన్న డోనాల్ట్ ట్రంప్ వైఖరి అందుకు విరుద్ధంగా ఉన్నది. ప్రపంచ శ్రేయస్సుకు దోహదం చేసే దృక్పథాన్ని అమెరికా ఎందుకు అనుసరించాలని ఆయన ప్రశ్నిస్తున్నారు. 2017లో తొలిసారి, 2025లో మలిసారి ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే ఐరాసకు అమెరికా అందించే ఆర్థిక సహాయాన్ని గణనీయంగా తగ్గించివేశారు. కీలక మైన ఐరాస ఏజెన్సీల నుంచి అమెరికాను ఉపసంహరించారు. ఒక్కమాటలో చెప్పాలంటే అమెరికా విధానాలు ఐరాస మనుగడనే దెబ్బ తీస్తున్నాయి.

ఈ విపత్కర పరిస్థితిని నివారించేందుకు ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ ఈ ఏడాది మార్చిలో 'యుఎన్ 80 ఇనీషియేటివ్'ను ప్రారంభించారు. ఐరాసను ఆధునికీకరించి దాని ప్రభావశీలత, కార్యాచరణ సామర్థ్యాన్ని ఇతోధికంగా పెంపొందించేందుకు ఉద్దేశించిన సమగ్ర సంస్కరణ ప్రయత్నమది. ఈ సంస్కరణ సంకల్పాలలో ప్రధానమైనది భద్రతా మండలి విస్తరణ. అభివృద్ధి చెందుతున్న దేశాల ఆకాంక్షలకు అనుగుణంగా మండలి విస్తరణ జరగని పక్షంలో ఐరాస తన ఉపయుక్తతను కోల్పోయే ప్రమాదమున్నది. ఇటువంటి సంభావ్యతను సైతం అమెరికా లక్ష్య పెట్టడం లేదు. భారత్ ఈ పరిస్థితుల్లో మండలిలో శాశ్వత సభ్యత్వాన్ని కోరుకోవడం మాత్రమే కాకుండా ఐరాసలో తన ప్రభావ ప్రాబల్యాలను పెంపొందించుకోవడం యుక్తంగా ఉంటుంది. సంపద్వంతమవుతున్న భారత్ తన ఆర్థిక వనరులను ఉదారంగా ఐరాసకు వినియోగించి ఆ ప్రపంచ సంస్థను నిలబెట్టడం ద్వారా భారతీయ నాగరికతా ఆదర్శం వసుధైవ కుటుంబకంను అనుష్ఠానించడం ద్వారా మానవాళి శ్రేయస్సుకు తోడ్పడాలి. ఐరాసను ఉనికిలోకి తీసుకురావడంలో నాటి అమెరికా అధ్యక్షుడు హ్యారీ ట్రుమన్ బ్రిటిష్ కవి టెన్నిసన్ అభిలషించిన 'పార్లమెంట్ ఆఫ్ మ్యాన్' ఆదర్శం నుంచి స్ఫూర్తి పొందారని ప్రతీతి. ప్రస్తుత ఐరాస ఆ ఆదర్శానికి ప్రతిరూపంగా లేదు. తదుపరి ప్రధాన కార్యదర్శి నియామకంలో ఒక మహిళను, మరీ ముఖ్యంగా ఆఫ్రికన్ విదుషీమణి లేదా రాజనీతిజ్ఞురాలును ఎంపిక చేయడం 'మానవుని పార్లమెంటు' దిశగా మొదటి అడుగు కాగలదు.

## డీఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తాం



మన గళం, ఎమ్మిగనూరు : ఎమ్మిగనూర్ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు, నవోదయ కోచింగ్ సెంటర్ల పై విచారణ జరిగి నెలలు గడుస్తున్న జిల్లా విద్యాధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై విద్యార్థి సంఘ నాయకులు ఉదయ్ శేఖర్, ఆఫ్రిది, కాజా, రఘునాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో సరైన అనుమతులులేని ప్రైవేట్ పాఠశాలల ను సీజ్ చేయాలని 12-09-2025 తేదీన విద్యశాఖ కమిషనర్ విజయరామరాజుకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 16-09-2025 తేదీన కర్నూల్ డిఇఓ శామ్యూల్ పాల్ కు ఐక్య విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశామని గుర్తు చేశారు. విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూర్ ప్రైవేట్ పాఠశాలలు, ఎమ్మిగనూరు నవోదయ కోచింగ్ సెంటర్లపై19-09-2025 న డిఇఓ వేసిన కమిటీ బృందాలు విచారించారన్నారు. డీఈవో పట్టించుకోవడంలేదని కలెక్టర్ సిరికి ఫిర్యాదు చేయగా స్పందించి సరైన అనుమతులు లేని పాఠశాలలను సిజ్ చేయమని, నవోదయ కోచింగ్ సెంటర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి ఆదేశించారన్నారు. అయినా డీఈవో శామ్యూల్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. విద్యాశాఖ అధికారులు స్పందించి వారం రోజుల లోగా చర్యలు చేపట్టకుంటే డీఈఓ ఆఫీసును ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

## అధికారులు సమయపాలన పాటించాలి



మనగళం, నంద్యాల : అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని వైద్య, ఆరోగ్యశాఖాధికారి డా ఆర్ వెంకటరమణ హెచ్చరించారు. నంద్యాల జిల్లా, సిరివెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఓపీ విభాగాన్ని పరిశీలించిన ఆయన రోగులతో మాట్లాడారు. వైద్య సేవలు, చికిత్సలు, మందులు, వైద్య అధికారులు, సిబ్బంది తీరుపై ఆరా తీశారు. రికార్డులు, రిపోర్టులను తనిఖీ చేశారు.

## బంగారంలో ఇన్వెస్ట్ చేస్తారా? ఫోన్‌పేలో ఇలా చేయండి చాలు!

మనగళం,బంగారం కొనాలని అందరికీ ఉంటుంది. అయితే పెరుగుతున్న గోల్డ్ రేట్లను దృష్టిలో ఉంచుకుని చాలామంది వెనకడుగు వేస్తారు. అయితే బంగారం రేట్లతో సంబంధం లేకుండా మీ దగ్గర ఎంత ఉంటే అంత మొత్తంతో బంగారంలో ఇన్వెస్ట్ చేయొచ్చు. అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం. నేరుగా బంగారాన్ని కొనలేని వాళ్లు డిజిటల్ గోల్డ్ అనే ఆప్షన్ ద్వారా బంగారంలో ఇన్వెస్ట్ చేయొచ్చని మీకు తెలుసా? నిజమే. మీరు బంగారంలో పెట్టుబడి పెట్టాలనుకుంటే డిజిటల్ గోల్డ్ రూపంలో ఇన్వెస్ట్ చేయొచ్చు. దీని వాల్యూ నిజమైన బంగారం రేట్లకు అనుగుణంగా మారుతుంటుంది. అయితే ఈ డిజిటల్ గోల్డ్ ను సింపుల్‌గా ఫోన్‌లోనే కొనుగోలు చేయొచ్చు! మీకు ఫోన్‌పే అకౌంట్ ఉంటే చాలు. యాప్ ద్వారా మీరు డిజిటల్ రూపంలో బంగారాన్ని కొనుగోలు చేయడం, అమ్మడం వంటివి చేయొచ్చు. పైగా పెట్టుబడి పెట్టే ప్రాసెస్ కూడా చాలా సింపుల్. బ్యాంక్ అకౌంట్, మొబైల్ నెంబర్‌తో మీ ఫోన్‌పే అకౌంట్ సెటప్ చేసిన తర్వాత ఫోన్‌పే హోమ్ పేజీలో డిజిటల్ గోల్డ్ అనే బాక్స్ అనిపిస్తుంది. దానిపై క్లిక్ చేస్తే.. డైలీ సేవింగ్స్, బయ్ డిజిటల్ గోల్డ్, గోల్డ్ లోన్, మంత్లీ గోల్డ్ సిప్ అనే నాలుగు ఆప్షన్లు కనిపిస్తాయి. వాటిలో బయ్ డిజిటల్ గోల్డ్ పై క్లిక్ చేసి.. మీరు ఎంత మొత్తం ఇన్వెస్ట్ చేయాలనుకుంటున్నారో అంత అమౌంట్ ను ఎంటర్ చేయాలి. అమౌంట్ ఎంటర్ చేయగానే పక్కన దానికి సమానమైన బంగారం వెయిట్ కనిపిస్తుంది. ఉదాహరణకు మీరు రూ.500 ఎంటర్ చేస్తే.. అక్కడ 0.0401 గ్రాములు అని చూపిస్తుంది. ఇది బంగారం ధరను బట్టి మారుతుంది. తర్వాత ప్రొసీడ్ నొక్కి పేమెంట్ చేస్తే చాలు. మీరు బంగారం సొంతం చేసుకున్నట్టే. ఫోన్‌పే ప్రకారం ఈ ఫీచర్‌ని ఉపయోగించి పెట్టుబడి పెట్టడానికి 45 సెకన్లు మాత్రమే పడుతుంది. తక్కువ టైమ్ లో, వేగంగా, సౌకర్యవంతంగా బంగారం కొనుగోలు చేసేలా ఈ ప్రాసెస్ రూపొందించారు. ఇకపోతే ఈ డిజిటల్ బంగారాన్ని అమ్మడం కూడా చాలా సులభం. మీరు ఆల్రెడీ బంగారాన్ని కొని ఉంటే అక్కడే సెల్ అన్న ఆప్షన్ కనిపిస్తుంది. దానపై క్లిక్ చేసి అప్పుడు ఉన్న రేటుకి అమ్మేయొచ్చు. ఇక వీటితోపాటు మంత్లీ గోల్డ్ సిప్ ద్వారా ప్రతినెలా డిజిటల్ గోల్డ్‌లో ఇన్వెస్ట్ చేయొచ్చు. అలాగే మీరు కొన్న గోల్డ్‌పై లోన్ కూడా తీసుకోవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా డిజిటల్ గోల్డ్‌లో పెట్టుబడి పెట్టేటప్పుడు మారుతున్న మార్కెట్ ధరలను గమనించడం ముఖ్యం. తక్కువ ఉన్నప్పుడు కొనడం, ఎక్కువ ఉన్నప్పుడు అమ్మడం చేయడం ద్వారా నష్టపోకుండా చూసుకోవచ్చు.

## బయటి షాక్‌లను తట్టుకోవడంలో భారత్ సామర్థ్యం బలమైనది : నిర్మలాసీతారామన్



మనగళం, ప్రపంచ ఆర్థికవ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఇలాంటి తరుణంలో బయటి నుంచి ఆకస్మికంగా తగిలే షాక్‌లను తట్టుకోవడంతో భారత్ సామర్థ్యం బలంగా ఉందని పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్-2025లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలాసీతారామన్ మాట్లాడుతూ.. ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యమని పేర్కొన్నారు. భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయని, ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీస్తున్నాయని ఆమె ఆందోళన వ్యక్తంచేశారు. ఇవి భారత్‌కు కూడా దెబ్బేనని, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం భారత్‌కు ఉందని అన్నారు. దేశ ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోందని నిర్మలాసీతారామన్ చెప్పారు. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరగ రాస్తున్నాయని అన్నారు. గతంలో బలంగా ఉన్న సంబంధాలు ఇప్పుడు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయని చెప్పారు. అయితే భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందని చెప్పారు.

## బాధిత కుటుంబాలకు పరిహారం మంజూరు చేయాలి




- ప్రతి నెలా సివిల్ రైట్ డే నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలకు పరిహారం త్వరితగతిన మంజూరు చేయాలని, ప్రతి నెలా ఖచ్చితంగా సివిల్ రైట్ డే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు కు సంబంధించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ 2013 నుండి 2025 వరకు పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అండర్ ఇన్వెస్టేషన్ కేసులను పోలీసు అధికారులతో సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న కేసులను కూడా త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెల ఖచ్చితంగా సివిల్ రైట్ డే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు కూడా ముందస్తు సమాచారం ఇవ్వాలని ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లకు సూచించారు. హత్య కేసులకు సంబంధించి బాధితులకు ఇంటిస్థలం, ఉద్యోగం త్వరితగతిన ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఎంత ఖర్చు పెట్టారో వివరాలను ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేసే సమయంలో వాస్తవాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. డివిఎంసీ మెంబర్ ప్రస్తావించిన అంశానికి సంబంధించి సాంఘిక సంక్షేమ భవన మరమ్మతులకు 25 లక్షల రూపాయలు నిధులను కేటాయిస్తానని ఎంపీ తెలిపారు. ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ బీసీ లకు సంబంధించిన యాక్ట్ సరిగా అమలు అయ్యే విధంగా ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ను కోరారు.. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద ఎస్సీ, ఎస్టీ లకు కొరకు ఎంత ఖర్చు చేశామో వివరాలను ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. డివిఎంసీ మెంబర్ లు ప్రస్తావించిన సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ పెండింగ్ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. సమావేశంలో కర్నూలు ఆర్డీవో సందీప్, సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, డివిఎంసి సభ్యులు సురేంద్ర, రవికుమార్, సురేష్, వెంకట నాగరాజు యాదవ్, మాలతి, మద్దిలేటి, కురువ మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## "కొత్త ప్రయాణం" అంటూ పోస్ట్..



మన గళం : దసరా పండగ సందర్భంగా తన అభిమానులకు ఓ స్పెషల్ అప్డేట్‌ను ఇచ్చింది సౌత్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు. "కొత్త ప్రయాణం" అంటూ సోషల్ మీడియాలో ఓ ఫోటోను షేర్ చేసిన ఆమె, మళ్లీ ఒక్కసారిగా ఫ్యాన్స్‌లో, నెటిజన్లలో ఆసక్తిని రేకెత్తించారు. ఇటీవల ఆమె రెండో పెళ్లి వార్తలు మీడియాలో హల్‌చల్ చేస్తున్న నేపథ్యంలో, "కొత్త ప్రయాణం" అనే మాట మరింత చర్చనీయాంశంగా మారింది. అయితే సమంత పోస్ట్ చేసిన "కొత్త ప్రయాణం" అనే విషయం పెళ్లికి సంబంధించినది కాదు. కొత్త ఇంటికి షిఫ్ట్ అయిన క్రమంలో ఈ కామెంట్ చేసింది. ఇక కొత్త ఇంటి ఫోటోను ఆమె స్వయంగా షేర్ చేసింది. ఇంటి గోడపై అనే లోగోను స్టైలిష్‌గా ఏర్పాటు చేయగా, అదే ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

అయితే ఇది హైదరాబాద్‌లోని ? లేక ముంబయిలోనా? అన్నది ఇంకా స్పష్టంగా తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా, బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు, సమంత మధ్య గత కొంతకాలంగా సన్నిహిత సంబంధం ఉందని ప్రచారం సాగుతోంది. వీరిద్దరూ 'ది ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్' సిరీస్‌ల్లో కలిసి పని చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి వీరిద్దరూ కలిసి పలు ఈవెంట్లకు హాజరై మీడియా కంట పడుతున్నారు. దీంతో సమంత త్వరలో రెండో వివాహం చేసుకోనుందన్న వార్తలు వస్తూనే ఉన్నాయి. తాజాగా ఆమె కొత్త ఇంటికి షిఫ్ట్ కావడం ఈ వార్తలకు మరింత బలం చేకూర్చినట్లైంది. అయితే దీనిపై సమంత నుంచి ఇంకా ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.

ఇక సినిమాల పరంగా చూస్తే, సమంత ప్రస్తుతం రెండు ప్రాజెక్టులపై పని చేస్తోంది. ఒక్కటి పాన్-ఇండియా స్థాయిలో రూపొందుతున్న "రక్త్ బ్రహ్మాండ: ది బ్లడీ కింగ్‌డమ్", మరొకటి కుటుంబ కథా చిత్రంగా తెరకెక్కుతున్న "మా ఇంటి బంగారం". ప్రస్తుతం ఈ రెండు సినిమాలు షూటింగ్ దశలో ఉన్నాయి. అభిమానులు చాలా కాలంగా సమంతను పెద్ద తెరపై మళ్లీ చూడాలనుకుంటుండగా, ఈ సినిమాల విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. "కొత్త ఇంటి లోగోతో, కొత్త జీవితం వైపు అడుగులు వేస్తున్న సామ్.. త్వరలో మరిన్ని వివరాలు వెల్లడించనున్నారా?" అనే ఉత్కంఠతో ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.

## మంచి విజయం అందుకున్న కాంతార 2..




మన గళం : రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార చాప్టర్ 1' సినిమా గాంధీ జయంతి (అక్టోబర్ 2) సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా విడుదలై అంచనాలకు తగ్గట్టుగానే బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. హొంబలే ఫిల్మ్స్‌పై విజయ్ కిరంగదూర్ నిర్మించిన ఈ భారీ బడ్జెట్ చిత్రం, గతంలో వచ్చిన 'కాంతారకి ప్రీక్వెల్‌గా రూపొందింది. కాంతార చిత్రం సెన్సేషన్ క్రియేట్ చేయడంతో ప్రీక్వెల్ కూడా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో స్పెషల్ క్రేజ్ సంపాదించుకుంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 'కాంతార చాప్టర్ 1' వరల్డ్ వైడ్‌గా దాదాపు 440 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ చేసింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొనడంతో, తెలుగు థియేట్రికల్ రైట్స్ నైజాం: ?40 కోట్లు, ఆంధ్ర: ?45 కోట్లు, సీడెడ్: 15 కోట్లు బిజినెస్ జరిగినట్టు సమాచారం. ఈ ప్రీ రిలీజ్ బిజినెస్ ఆధారంగా, తెలుగు రాష్ట్రాల్లో బ్రేక్ ఈవెన్ టార్గెట్ ?101 కోట్ల షేర్ లేదా ?202 కోట్ల గ్రాస్ అని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సినిమాకు వరల్డ్ వైడ్‌గా పెయిడ్ ప్రీమియర్స్ ద్వారా ?43.87 కోట్ల వసూళ్లు వచ్చాయి. ఇక మూవీ తొలి రోజు కలెక్షన్ల విషయానికి వస్తే.. హిందీ: ?22 కోట్లు, కర్ణాటక: ?15 కోట్లు, తమిళం మలయాళం: ?6 కోట్లు, ఓవర్సీస్: ?10 కోట్లు.. మొత్తంగా డే1 గ్రాస్: దాదాపు ?90 కోట్లు (అంచనా) . తెలుగులో కాంతారకు మంచి ఆదరణ లభించింది. పెయిడ్ ప్రీమియర్స్‌తో కలిపి ఆంధ్ర నైజాంలలో ?12 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చాయి. వీకెండ్‌లో ఇంకా ఎక్కువ వసూళ్లు నమోదయ్యే అవకాశం ఈ చిత్రంలో రిషబ్ శెట్టికి జోడీగా రుక్మిణి వసంత్ నటించగా, జయరామ్, గుల్షన్ దేవయ్య, ప్రమోద్ శెట్టి తదితరులు కీలక పాత్రలు పోషించారు. అజనీష్ లోకనాథ్ సంగీతం అందించారు. ఓవర్సీస్‌లో కూడా కాంతార చాప్టర్ 1 చిత్రం సరికొత్త రికార్డులు సృష్టించింది. నార్త్ అమెరికాలో ప్రీమియర్స్‌తో కలిపి 750 (భారత కరెన్సీలో 6 కోట్ల రూపాయలు) రాబట్టినట్టు సమాచారం.. ఇక న్యూజిలాండ్, యూకే, యూరప్, ఆస్ట్రేలియా, గల్ఫ్, మిడిల్ ఈస్ట్ తదితర దేశాలో కాంతార చాప్టర్ 1కు 3 కోట్ల రూపాయల కలెక్షన్స్ వచ్చినట్లుగా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. మొత్తంగా కాంతారకు ఓవర్సీస్‌లో తొలి రోజు 10 కోట్ల రూపాయల గ్రాస్ వచ్చిందని అంటున్నారు..






## హారర్ మూవీ లవర్స్‌కు సైతం వణుకు పుట్టించే వెబ్ సిరీస్

మన గళం : ఓటీటీలకు క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్స్‌కు ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఉంది. తెలుగు, తమిళ్, కన్నడ, హిందీ, మలయాళం, ఇంగ్లీష్.. ఇలా అన్ని భాషల్లోనూ ఈ జానర్ సినిమాలు సూపర్ హిట్ అవుతున్నాయి. ఇప్పుడు మనం మాట్లాడుకోబోయేది కూడా ఒక హారర్ థ్రిల్లర్ సినిమానే. చాలా మంది సినీ లవర్స్ హారర్ సినిమాలు చూడటానికి ఎంతో ఇంట్రెస్ట్ చూపిస్తూ ఉంటారు. ఎంత భయంగా అనిపించినా కూడా కళ్లు మూసుకుంటూనే చూసేవారు చాలా మంది ఉంటారు. కానీ ఒంటరిగా చూడాలంటే మాత్రం భయమే.. ఓటీటీల్లోనూ హారర్ సినిమాలకు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. కేవలం తెలుగులో సినిమాలు మాత్రమే కాదు ఇతరభాషల హారర్ సినిమాలు చూడటానికి కూడా ప్రేక్షకులకు ఆసక్తి చూపిస్తున్నారు. దాంతో సినిమాలతో పాటు వెబ్ సిరీస్ లు కూడా తెరకెక్కి అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. కానీ ఇప్పుడు ఓటీటీలో దూసుకుపోతున్న ఈ వెబ్ సిరీస్ మాత్రం గుండెల్లో దడ పుట్టిస్తోంది. హారర్ మూవీ లవర్స్‌కు సైతం వణుకు పుట్టించే వెబ్ సిరీస్ ఇప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. ఇంతకీ ఆ వెబ్ సిరీస్ ఏంటో తెలుసా.. ? అదే 1000 బేబీస్. మలయాళంలో నుంచి వచ్చిన ఈ న్యూ వెబ్ సిరీస్ హారర్ జానర్ కావడం విశేషం. ఇందులో సీనియర్ నటుడు రెహమాన్, నీనా గుప్తా ప్రధాన పాత్రలు పోషించగా.. సైకలాజికల్ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ గా దీనిని రూపొందించారు. మొదటి నుంచి ఫస్ట్ లుక్, ట్రైలర్, టీజర్ ఇలా అన్నింటిని క్యూరియాసిటిని కలిగిన ఈ వెబ్ సిరీస్.. గత ఏడాది అక్టోబర్ 18 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతుంది. విడుదలైన ఒక్కరోజులోనే ట్రెండింగా లో టాప్ కు వచ్చేసింది. మలయాళంలో రూపొందించిన ఈ 1000 బేబీస్ వెబ్ సిరీస్ ప్రస్తుతం ఏడు భాషలలో అందుబాటులోకి వచ్చింది.

మలయాళంతోపాటు తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మరాఠీ, బెంగాలీ భాషలలో స్ట్రీమింగ్ అవుతుంది. మొదటి రోజే పాజిటివ్ టాక్ రావడంతో ఈ సిరీస్ చూసేందుకు ఓటీటీ హారర్ మూవీ లవర్స్ ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పటివరకు ఈ సిరీస్ కు మంచి వ్యూస్ వస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి నజీమ్ కోయ దర్శకత్వం వహించగా.. సంజు శివమ్, జాయ్ మాథ్యూ, ఆదిల్ ఇబ్రహీం, అశ్విన్ కుమార్ కీలకపాత్రలు పోషించారు. ఆగస్ట్ సినిమా బ్యానర్ పై షాది నదేషన్ ఆర్య ఈ సిరీస్ నిర్మించారు. సస్పెన్స్ ట్విస్టులు, భయపెట్టించే విజువల్స్ తో ఈ సిరీస్ ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని నెటిజన్స్ పోస్టులు పెడుతున్నారు. ఈ సిరీస్ కు మొదటి నుంచి పాజిటివ్ రివ్యూస్ రావడంతో వ్యూస్ పెరుగుతున్నాయి. మరీ ఈ సిరీస్ మీరు చూడాలనుకుంటే హాట్ స్టార్‌లో అందుబాటులో ఉంది

## దుల్కర్ సినిమాలో హీరోయిన్‌గా ఈ అమ్మడు



మన గళం : స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ఇటీవలే లక్కీ భాస్కర్ సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి కథానాయికగా నటించింది. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ సినిమా మంచి వసూళ్లు రాబట్టింది. గతేడాది దీపావళి కానుకగా అక్టోబర్ 31న థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు జీవీ ప్రకాష్ సంగీతం అందించారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి. ఈ సినిమా పాన్ ఇండియాలో సూపర్ డూపర్ హిట్ అయింది. 2012లో విడుదలైన 'సెకండ్ షో' చిత్రంతో దుల్కర్ తన నట జీవితాన్ని ప్రారంభించాడు.

ఆ తర్వాత విడుదలైన 'ఉస్తాద్ హొటల్' సినిమా అభిమానుల మదిలో చెరగని స్థానాన్ని సంపాదించుకుంది. ఇక తెలుగులోకి ఒకే బంగారం సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించాడు. ఈ సినిమా తెలుగులో మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత దుల్కర్ నటించిన సినిమాలు తెలుగులోనూ విడుదలై మంచి విజయాలను అందుకుంది. దుల్కర్ సల్మాన్ మళ్లీ తెలుగు దర్శకుడితో పని చేస్తున్నారని తెలుస్తుంది. టాలీవుడ్ డైరెక్టర్ పవన్ సాదినేని దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు దుల్కర్. ఈ సినిమాకు ఆకాశంలో ఓ తార అనే టైటిల్ ను ఖరారు చేశారు. ఈ సినిమాలో హీరోయిన్ గా అందాల భామ రుహానీ శర్మ నటిస్తుందని తెలుస్తుంది. తెలుగులో చిలసౌ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించింది ఈ ముద్దుగుమ్మ. మొదటి సినిమాతోనే తెలుగు కుర్రాళ్ల హృదయాలను దోచేసింది హీరోయిన్ రుహానీ శర్మ. చిలసౌ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ అమ్మడు ఆ తర్వాత సరైన క్రేజ్ మాత్రం సొంతం చేసుకోలేదు. టాలీవుడ్ ఇండస్ట్రీలో అడపాదడపా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ఈ బ్యూటీ.. ఇప్పుడు దుల్కర్ సినిమాలో ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది. ఈ వార్తల్లో నిజం ఉంటే రుహానీ శర్మ రేంజ్ మారిపోయినట్టే అంటున్నారు అభిమానులు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# అహ్మదాబాద్ టెస్టు - ముగిసిన తొలి రోజు ఆట



మన గళం, హైదరాబాద్: అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టులో మొదటి రోజు ఆట ముగిసింది. టీమిండియా రెండు వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసింది. క్రీజులో కెఎల్ రాహుల్ 114 బంతులు ఆడి 53 పరుగులు చేశాడు. కెప్టెన్ శుభమాన్‌గిల్ 42 బంతుల్లో 18 పరగులతో క్రీజులో ఉన్నారు. జైస్వాల్ (36), సాయి సుదర్శన్ (7) ఔటయ్యారు. జైస్వాల్ తన సహజ శైలిలో ధాటిగా ఆడి జేడన్ సీల్స్ బౌలింగ్‌లో షారు హౌప్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. సాయి సుదర్శన్ 7 పరుగులే చేసి రోస్టన్ ఛేజ్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూ అయ్యాడు. విండీస్ తొలి ఇన్నింగ్స్ స్కోర్‌కు భారత్ ఇంకా 41పరుగులు వెనుకపడి ఉంది. అంతకుముందు టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ 162 పరుగులకే ఆలౌటైంది. సిరాజ్ (14-3-40-4), బుమ్రా (14-3-42-3), కుల్దీప్ (6.1-0-25-2), వాషింగ్టన్ సుందర్ (3-0-9-1) ధాటికి విండీస్ ఇన్నింగ్స్ పేకమేడలా కూలింది..

# వెస్టిండీస్‌తో భారీ స్కోరు దిశగా భారత్



మన గళం, రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా వెస్టిండీస్‌తో అహ్మదాబాద్‌లో జరుగుతున్న తొలి టెస్ట్‌లో భారత్ భారీ స్కోరు దిశగా దూసుకెళ్తోంది. 121/2తో ఈ ఉదయం రెండో రోజు ఆట మొదలుపెట్టిన భారత్ 188 పరుగుల వద్ద శుభమన్ గిల్ రూపంలో మూడో వికెట్ కోల్పోయింది. 100 బంతులు ఎదుర్కొన్న గిల్ సరిగ్గా 50 పరుగులు చేసి రోస్టన్ చేజ్ బౌలింగ్‌లో జస్టిన్ గ్రీవ్స్‌కు క్యాచ్ ఇచ్చిన పెవిలియన్ చేరాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన ధ్రువ్ జురెల్‌తో కలిసి రాహుల్ జాగ్రత్తగా ఆడుతూ పరుగులు పెంచుకుంటూ పోయాడు. ఈ క్రమంలో 19 బంతుల్లో కేఎల్ రాహుల్ సెంచరీ పూర్తిచేసుకున్నాడు. రాహుల్ శతకంలో 12 ఫోర్లు ఉన్నాయి. లంచ్ సమయానికి భారత్ మూడు వికెట్ల నష్టానికి 218 పరుగులు చేసి విండీస్ కంటే 56 పరుగుల ఆధిక్యంలో ఉంది. అంతకుముందు నిన్న టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న విండీస్ భారత బౌలర్ల దెబ్బకు కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 162 పరుగులకే ఆలౌట్ అయింది. సిరాజ్ 4 వికెట్లు తీసుకోగా, బుమ్రా మూడు, కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీసుకున్నారు.

# వరల్డ్ చాంపియన్‌షిప్‌లో రజతం గెలిచిన వెయిట్‌లిఫ్టర్ మీరాభాయ్ ఛాను

మన గళం, న్యూఢిల్లీ: భారతీయ స్టార్ వెయిట్‌లిఫ్టర్ మీరాభాయ్ ఛాను మళ్లీ మెరిసింది. నార్వేలో జరుగుతున్న వరల్డ్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ గెలుచుకున్నది. 48 కేజీల కేటగిరీలో ఆమె పోటీపడింది. ఈ ఈవెంట్‌లో ఆమె మొత్తం 199 కేజీల బరువును ఎత్తింది. స్నాచ్ విభాగంలో 84 కేజీల బరువు, క్లీన్ అండ్ జెర్క్ విభాగంలో 115 కేజీల బరువును ఆమె ఎత్తి రికార్డు సృష్టించింది. అయితే ఈ టోర్నమెంట్‌లో స్వర్ణ పతకాన్ని కొరియాకు చెందిన వెయిట్‌లిఫ్టర్ రీ సోంగ్ గుమ్ గెలుచుకున్నది. ఆమె మొత్తం 213 కేజీల బరువును ఎత్తింది. మీరాభాయ్ ఛాను గతంలో వరల్డ్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణం గెలిచింది. 2017లో జరిగిన పోటీల్లో ఆమె గోల్డ్ మెడల్ కొట్టింది. అప్పుడు ఆమె 49 కేజీల డివిజన్‌లో పోటీపడింది. ఆ తర్వాత 2022లో 49 కేజీల విభాగంలో సిల్వర్ మెడల్‌ను ఛాను గెలుచుకున్న విషయం తెలిసిందే. తాజాగా జరిగిన ఈవెంట్‌లో స్నాచ్ విభాగంలో ఛాను కొంత కష్టపడింది. 87 కేజీల వద్ద ఆమె రెండు సార్లు ఫెయిల్ అయ్యింది. కానీ క్లీన్ అండ్ జర్క్ విభాగంలో ఆమె తన రిథమ్‌ను అందుకున్నది. మూడు ప్రయత్నాల్లోనూ ఛాను సక్సెస్ అయ్యింది.



# వెస్టిండీస్‌తో టెస్టులో కేఎల్ రాహుల్ సెంచరీ



మన గళం, అహ్మదాబాద్ : వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టులో.. ఇండియన్ ఓపెనర్ కేఎల్ రాహుల్ సెంచరీ నమోదు చేశాడు. టెస్టుల్లో అతనికి ఇది 11వ సెంచరీ కాగా, భారత గడ్డపై అతను రెండో టెస్టు సెంచరీ కావడం విశేషం. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో ఇండియా రెండో రోజు తాజా సమాచారం ప్రకారం 67 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 218 రన్స్ చేసింది. కేఎల్ రాహుల్ 190 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. ఆ సెంచరీలో 12 బౌండరీలు ఉన్నాయి. భారత కెప్టెన్ శుభమన్ గిల్ హాఫ్ సెంచరీ చేసి ఔటయ్యాడు. చాన్నాళ్ల తర్వాత సెంచరీ చేశాడు రాహుల్. దాదాపు 3211 రోజుల విరామం తర్వాత స్వదేశీ గడ్డపై భారీ ఇన్నింగ్స్ ఆడాడు. చెన్నైలో ఇంగ్లండ్‌తో 2016, డిసెంబర్‌లో జరిగిన టెస్టులో చివరి సారి రాహుల్ సెంచరీ స్కోర్ చేశాడు. రాహుల్ సెంచరీతో భారత్ తొలి టెస్టులో పట్టు సాధించే దిశగా వెళ్తోంది. క్రీజ్‌లో జురెల్ ఉన్నాడు.



# అందుకే మళ్లీ భారత్‌కు : లియోనెల్ మెస్సీ



మన గళం, దిగ్గజ ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనెల్ మెస్సీ దాదాపు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ భారత గడ్డపై అడుగుపెట్టబోతున్నారు. భారత పర్యటన ఖరారైనట్లు నిర్వాహకులు ప్రకటించడంతో దేశంలోని ఫుట్‌బాల్ అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ పర్యటనలో భాగంగా మెస్సీ దేశంలోని పలు నగరాలను సందర్శించనున్నారు. అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ లియోనెల్ మెస్సీ 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా 2025' పేరుతో భారత్‌లో పర్యటించనున్నారు. డిసెంబర్ 13 నుంచి 15 వరకు మూడురోజుల పాటు జరగనున్న ఈ టూర్‌లో భాగంగా మెస్సీ మొదట కోల్‌కతా, ముంబై, ఢిల్లీ నగరాలను సందర్శించనున్నారు. త్వరలోనే నాలుగో నగరం పేరును కూడా వెల్లడిస్తామని ఈవెంట్ మేనేజర్ తెలిపారు. 2011లో అర్జెంటీనా జాతీయ జట్టుతో కలిసి కోల్‌కతాలో వెనిజులాపై ఒక ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడిన తర్వాత మెస్సీ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి. తన భారత పర్యటనపై మెస్సీ స్పందిస్తూ.. తన పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. భారత్ చాలా ప్రత్యేకమైన దేశమని, 14 ఏళ్ల క్రితం ఇక్కడికి వచ్చినప్పటి మధుర జ్ఞాపకాలు తనకింకా గుర్తున్నాయని అన్నారు. అప్పటి అభిమానుల స్పందన అద్భుతమని చెప్పారు. ఇప్పుడు కొత్త తరం అభిమానులను కలుసుకోవడానికి, ఫుట్‌బాల్‌పై తనకున్న ఇష్టాన్ని వారితో పంచుకోవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని మెస్సీ పేర్కొన్నారు. మెస్సీ పర్యటనలో భాగంగా కోల్‌కతాలోని సాల్ట్ లేక్ స్టేడియం, ముంబైలోని వాంఖడే స్టేడియం, ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా కోల్‌కతాలో మెస్సీ విగ్రహాన్ని ఆవిష్కరించడంతో పాటు, ఓ కొత్త స్వచ్ఛంద సంస్థ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించనున్నారు. అంతేకాకుండా పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల ముఖ్య నేతలతో పాటు, స్థానిక క్రీడా, సినీ ప్రముఖులతో కూడా మెస్సీ సమావేశం కానున్నారు. అయితే ఈ పర్యటనకు ముందే నవంబర్‌లో అర్జెంటీనా ప్రపంచకప్ విజేత జట్టుతో కలిసి మెస్సీ కొచ్చిలో ఓ మ్యాచ్ ఆడనుండటం విశేషం. ఫిఫా అంతర్జాతీయ విండోలో భాగంగా అర్జెంటీనా జట్టు ఈ మ్యాచ్ ఆడనుంది.

# ఢిల్లీలో ఆర్చరీ లీగ్-2025 ప్రారంభించిన రామ్ చరణ్




మన గళం, ఢిల్లీ, : హీరో రామ్ చరణ్ ఢిల్లీలో ఆర్చరీ ప్రీమియర్ లీగ్-2025ని ప్రారంభించారు. ఆర్చరీ క్రీడను ఒక 'ఐకానిక్ స్పోర్ట్'గా చెప్పిన చరణ్.. ఈ లీగ్ భారతదేశంలో మొట్టమొదటి ఆర్చరీ ఫ్రాంచైజీ టోర్నమెంట్‌గా నిలుస్తుందన్నారు. ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన ఈ ఆర్చరీ ప్రీమియర్ లీగ్ 2025ని ప్రారంభించడం సంతోషకరమని చరణ్ అన్నారు. ఢిల్లీలోని యమునా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ఈ ప్రారంభ వేడుకలో 48 మంది ఆర్చర్లు (36 మంది భారతీయులు, 12 మంది విదేశీయులు) ఆరు ఫ్రాంచైజీల్లో పోటీ పడుతున్నారు. ఇది రికర్వ్ అండ్ కాంపౌండ్ ఆర్చర్లు ఫ్లడ్‌లైట్స్ కింద పోటీపడే ప్రత్యేక ఫార్మాట్‌ను భారత్ కు పరిచయం చేస్తుంది. ఈ లీగ్ కు బ్రాండ్ అంబాసిడర్ కూడా అయిన రామ్ చరణ్, ఆర్చరీని 'ఐకానిక్ స్పోర్ట్' అన్నారు. 'ఇది మన చరిత్ర, సంస్కృతిలో భాగం. రామాయణం, మహాభారతంలో ఆర్చరీ ఉంది. నేను %===% సినిమాలో ఆర్చర్ పాత్ర చేశాను. ఈ క్రీడతో మన సంబంధం ముడిపడిఉంది' అని చెప్పారు. భారతీయ క్రీడా ప్రియులు ఈ ఐకానిక్ స్పోర్ట్‌ను ప్రోత్సహించాలని, లీగ్‌ను ఐకానిక్‌గా మార్చాలని రామ్ చరణ్ పిలుపునిచ్చారు. కాగా, ఈ ఆర్చరీ లీగ్ ద్వారా.. దేశంలో దాగి ఉన్న ప్రతిభకు అవకాశాలు వస్తాయని, అదే సమయంలో భారతీయ ఆర్చరీకి అంతర్జాతీయ ఎక్స్‌పోజర్ దక్కుతుందని %ూూా×% అధ్యక్షుడు అర్జున్ ముండా తెలిపారు. 2028, 2032 ఒలింపిక్స్‌కు భారత క్రీడాకారుల్ని తయారు చేయడానికి కూడా ఈ లీగ్ సహకరిస్తుందని ఆయన చెప్పారు. ఈ పోటీలు అక్టోబర్ 2 నుంచి 12 వరకు జరుగుతాయి.

# 21 నిమిషాల్లో 100 పరుగులు.. 32 ఏళ్లుగా ఈ రికార్డును బీట్ చేసే ప్లేయర్ పుట్టలేదు మామ

మన గళం, క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీల గురించి మాట్లాడినప్పుడు, చాలామంది తక్కువ బంతుల్లో వచ్చిన సెంచరీలను గుర్తు చేసుకుంటారు. కానీ, కేవలం 21 నిమిషాల్లోనే సెంచరీ సాధించిన రికార్డు ఏ ఆటగాడి పేరు మీద ఉందో చాలా తక్కువ మందికి తెలుసు. ఈ అద్భుతమైన ఘనత సాధించింది ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ గ్లెన్ చాపెల్. క్రికెట్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీల గురించి చర్చ వచ్చినప్పుడల్లా బంతుల ఆధారంగా సాధించిన సెంచరీలు మాత్రమే గుర్తుకు వస్తాయి. కానీ, టైం ఆధారంగా అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ గ్లెన్ చాపెల్ పేరు మీద ఉంది. చాపెల్ 1993లో ఒక ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లో కేవలం 21 నిమిషాల్లోనే సెంచరీ బాది సంచలనం సృష్టించాడు. ఈ రికార్డు 32 సంవత్సరాల తర్వాత కూడా అజేయంగా నిలిచి ఉంది. లంకాషైర్ తరపున ఆడుతున్న చాపెల్ 1993 జూలై 15న గ్లామోర్గన్ పై ఈ అద్భుతాన్ని సాధించాడు. లంకాషైర్ రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడానికి దిగినప్పుడు, చాపెల్ ఓపెనర్‌గా క్రీజ్‌లోకి వచ్చాడు. క్రీజ్‌లోకి అడుగుపెట్టిన వెంటనే అతను బౌలర్లపై విరుచుకుపడ్డాడు. చాపెల్ కేవలం 21 నిమిషాల్లో, 27 బంతుల్లోనే సెంచరీని పూర్తి చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతని బ్యాట్ నుండి 10 ఫోర్లు, 9 సిక్సర్లు వచ్చాయి. సమయం పరంగా ఇది ఫస్ట్ క్లాస్ క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకు నమోదైన అత్యంత వేగవంతమైన సెంచరీ. అంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన టమ్ మూడీ పేరు మీద ఉండేది. మూడీ 1990లో వార్విక్‌షైర్ పై గ్లామోర్గన్ తరపున ఆడుతూ కేవలం 26 నిమిషాల్లో సెంచరీ చేశాడు. చాపెల్, మూడీ రికార్డును బద్దలు కొట్టి కొత్త చరిత్ర సృష్టించాడు. తొలి ఇన్నింగ్స్‌లో లంకాషైర్ 310 పరుగులు చేసింది. సమాధానంగా, గ్లామోర్గన్ 303 పరుగులకు తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దీంతో లంకాషైర్‌కు కేవలం 7 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. ఆ తర్వాత చాపెల్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో లంకాషైర్ కేవలం 12 ఓవర్లలోనే 235 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. గ్లామోర్గన్‌కు 243 పరుగుల లక్ష్యం లభించింది, దీనిని వారు కేవలం 52.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి సాధించారు. చాపెల్ తుఫాన్ సెంచరీ జట్టును గెలిపించలేకపోయినప్పటికీ, క్రికెట్ చరిత్రలో ఈ ఇన్నింగ్స్ శాశ్వతంగా నిలిచిపోయింది. గ్లెన్ చాపెల్ దేశీయ క్రికెట్ కెరీర్ అద్భుతంగా సాగింది. కానీ, అంతర్జాతీయ క్రికెట్‌లో అదృష్టం అతనితో లేదు. 2006లో అతను ఇంగ్లాండ్ తరపున వన్డే అరంగేట్రం చేశాడు, కానీ అదే మ్యాచ్‌లో గాయపడ్డాడు. కేవలం నాలుగు ఓవర్లు వేసిన తర్వాత అతన్ని మైదానం నుండి బయటకు తీసుకెళ్లారు, ఆ తర్వాత అతనికి మళ్లీ ఇంగ్లాండ్ జట్టు జెర్సీ ధరించే అవకాశం రాలేదు. 32 సంవత్సరాల తర్వాత కూడా చాపెల్ రికార్డు చెక్కుచెదరకుండా ఉంది. నేటి వేగవంతమైన క్రికెట్, టీ20 యుగంలో కూడా ఇంత తక్కువ సమయంలో సెంచరీ సాధించిన ఆటగాడు మరెవరూ రాలేదు. అందుకే క్రికెట్ అభిమానులకు ఈ ఇన్నింగ్స్ ఒక లెజెండరీ కథ కంటే తక్కువ కాదు.

# సర్వ..'జన'..రక్షకుడు



- ఉన్నత భూస్వామ్య కుటుంబాన జన్మించాడు
- బతక కష్టమన్నదే లేని..వ్యవసాయ నేపధ్యమున్న ఇంట పెరిగాడు
- తల్లి, దండ్రుల నుంచి నైతిక విలువలను, ఆదర్శభావాలను...వారసత్వంగా పుణికి, పుచ్చుకున్నాడు
- బాల్యం నుంచి స్వతహాగా మంచి చదువరే
- తరగతి గదుల్లో అన్నింటా ప్రథముడిగా ఉంటూ...అందరి..ప్రశంసలకు పాత్రుడయ్యాడు
- వైద్య విద్యను ఎంచుకుని,యం.బి.బి.యస్.కోర్సును..పూర్తి...చేశాడు
- పి.జి.కోర్సు..ఎంచుకోవాలనున్నా..కాలం విలువ తెలిసినవారవడంతో..ఆ...యత్నానికి..స్వస్తి పలికాడు
- చిన్నతనానే..తన తొలి లక్ష్యమైన...సివిల్స్..సాధనకుపక్రమించాడు
- తొలి,మలి..యత్నాలు...విఫలమైనా..3వ యత్నాన..సఫలుడయ్యాడు
- పోలీసు శాఖలో ఉన్నతాధికారిగా...తన ప్రస్థానాన్ని ప్రారంభించాడు
- విధుల నిర్వర్తణలో చిత్తశుద్ధి,అంకితభావాలను..ప్రదర్శించాడు
- పని చేసిన ప్రతి చోటా వేనోళ్లా..ప్రశంసలకు..పాత్రుడయ్యాడు
- పదోన్నతులను అందుకుంటూ...అసాంఘిక శక్తుల..ఆటకట్టించాడు
- అరాచకవాదులు..తోక ముడిచేలా చేయగలిగాడు
- నేర్పు, ఓర్పు అంటూ ఉంటే.. నేతల.. ఒత్తిళ్లన్నవి... అధిగమించవచ్చంటోన్న... ధీశాలి
- బాధితులకు సత్వర స్వాంతన,ఉపశమనం కలిగించేవారే నిజమైన పోలీసులంటోన్న...సిన్సియర్ ఆఫీసర్
- ఫ్రెండ్లీ పోలీసింగ్ తో నేర నియంత్రణ సాధ్యపడదంటోన్న..సత్యవాది
- అవసరార్థులైన నిజమైన బాధితలు తనను నేరుగా ఎప్పుడైనా కలవవచ్చంటోన్న.. సమాజహితైషి
- విలువలతో కూడిన జీవితాలను గడపాలని యువతకు సూచిస్తున్న..మార్గదర్శి
- ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదంటోన్న.. మహిళాభ్యుదయవాది, అన్నదాతల పక్షపాతి
- పదుగురి సేవలో జీవితాంతం ముందకు సాగిపోవడమే... తన..జీవితాశయమంటోన్న..మనసున్న మనిషి

...నిగర్వి,నిరాడంబరుడు,సేవాతత్పరుడు...కర్నూలు రేంజ్ డి.ఐ.జి.డాక్టర్ కోయ ప్రవీణ్...జీవిత విజయ ప్రస్థానమిది...

(యస్.బి.నందకిషోర్,సీనియర్ జర్నలిస్ట్
మొబైల్ నెంబర్ : 80087 88416)




(మన గళం,కర్నూలు బి.క్యాంప్) : "...ఎవ్వరైనా..కేవలం 2,3వ తరగతులు చదువుతున్న తరుణంలో...జీవితాన ఉన్నతమైన స్థాయిలో స్థిరపడి, మరెంతో సమోన్నత స్థాయిలో ప్రజా సేవ చేయాలనే ఉదాత్త లక్ష్యం...నిర్దేశించుకోవడం సాధ్యపడుతుందా..? అస్సలంతటి ఆలోచనలు ఆ చిన్నతనాన ఎవ్వరికైనా..రావడం సాధ్యమా..?..సరే..అంతటి ఆదర్శ భావనలు...తలెత్తినా...వాటి సాధనకు శ్రమించి, లక్ష్యసాధన కలవడమన్నది...అస్సలు..వీలు పడుతుందా..?..అనే...సందేహాలు,అనుమానాలు...ఎవ్వరికైనా రావడం, మరెవ్వరిలోనైనా....కలగడం...అత్యంత సహజమే, సర్వసాధారణం కూడానూ...కానీ...మొక్కవోని ఆత్మస్థైర్యం,అంతులేని కఠోర శ్రమ అన్నది చేయాలే గానీ...ఎంతటి కష్టసాధ్యమైన కార్యాన్నయినా...సాధించి, జీవిత ప్రస్థానంలో విజేతలుగ నిలవడం...సులువేనని..నిరూపించారాయన. తానే..కర్నూలు రేంజ్ డి.ఐ.జి.డాక్టర్ కోయ ప్రవీణ్, తన జీవిత విజయ నేపధ్యంలోని పలు విశేషాల సమాహారం...మన గళం..పాఠకులకు..ప్రత్యేకం..."

స్వగతం :
పూర్తి పేరు : డాక్టర్ కోయ ప్రవీణ్
తల్లి,దండ్రులు : సరోజ,మాధవరావు దంపతులు
స్వస్థలం : దిబ్బకాయల పాడు గ్రామం,పోలవరం తాలుకా,పశ్చిమ గోదావరి జిల్లా
పుట్టిన తేదీ : 24,మే

కుటుంబ నేపధ్యం : వారిది భూస్వామ్య కుటుంబం. తన తండ్రి అప్పట్లోనే ఉన్నత విద్యలను అభ్యసించారు. బి.కాం. గ్రాడ్యుయేషన్ కోర్సును పూర్తి చేసినప్పటికీ వ్యవసాయం మీదున్న మక్కువతో రైతుగా కొనసాగారు. తన తల్లి కుటుంబ కార్యకలాపాల నిర్వర్తణలో తన తండ్రికి తగిన రీతిన సహాయ,సహకారాలను అందజేసేవారు. వారు వారి తల్లి,దండ్రులకు మొత్తం 8 మంది సంతానం.

కుటుంబం : 2011లో ఆ దంపతులకు వివాహమైంది. తన జీవిత సహధర్మచారిణి పేరు శ్వేత, తాను కుటుంబ బాధ్యతల్లో తన భర్తకు చేదోడు,వాదోడుగా ఉంటున్నారు. ఆ దంపతులకు మొత్తం ఇద్దరు సంతానం. ఇద్దరూ అమ్మాయిలే. వారిద్దరిలో ఒకరు 5వ, మరొకరు 9వ తరగతి చదువుతున్నారు. మంచి..చదువరే : తాను చిన్ననాటి నుంచి స్వతహాగా విద్యార్జనలో మంచి చదువరే. తరగతి గదుల్లో అన్నింటా, అందరిలోనూ ప్రథముడిగా ఉండేందుకాయన ప్రాధాన్యమిచ్చేవారు. కనీసం 90 శాతానికి మించి మార్కులు తనకొచ్చేవంటే తానెంతటి చదువరే ఎవ్వరికైనా ఇట్టే అవగతమవుతుంది. ఈ నేపధ్యంలో అటు తన సహధ్యాయులతో,ఇటు ఉపాధ్యాయ,అధ్యాపకుల ప్రశంసలకు పాత్రుడయ్యేవారు.

విద్యాభ్యాసం : తాను పదో తరగతి దాకా రాజమండ్రిలోని మిషనరి విద్యా సంస్థల్లో చదివారు. ఆనక ఇంటర్ కోర్సును గుంటూరులో చదివారు. ఆపై రంగరాయ మెడికల్ కాలేజ్,కాకినాడ నుంచి యం.బి.బి.ఎస్.కోర్సును పూర్తి చేశారు.

కాలం..విలువ తెలిసిన..ఉదాత్తుడు : తన యం.బి.బి.యస్.కోర్సు పూర్తయ్యాక అప్పట్లో పి.జి.స్పెషలైజేషన్ చేయాలంటే ఏళ్ల తరబడి సమయం వృథాగా గడచిపోయేది. సర్వీస్ కోటా,రీజనల్ కోటా అంటూ దాదాపుగా కనీసం 3,4 ఏళ్ల కాలం ఇట్టే గడచిపోయేది. అందుకే తాను తాను చదివిన వైద్య విద్యకు స్వస్తి పలికి, తన తొలి లక్ష్యాన్ని ఎంచుకున్నారాయన. సివిల్ సర్వీసెస్...సాధకుడు : తాను సివిల్స్ కు ప్రిపేరవనారంభించారు. తొలి యత్నంలో ప్రిలిమ్స్ దాకా వెళ్లిన ఆయనకు రెండో పర్యాయం సివిల్స్ రాస్తే ఐ.ఆర్.యస్. వచ్చింది. అయినా..మూడో ప్రయత్నంలో భాగంగా తాను ఐ.పి.యస్.ను సాధించగలిగాడు.

పోలీసు శాఖలో..ప్రస్థానం : ఖమ్మంలో పోలీసు శాఖలో ఉన్నతాధికారిగా శిక్షణ పొందిన అనంతరం 2009లో తనకు వరంగల్ లో తొలి పోస్టింగ్ దక్కింది. ఆపై, విశాఖ పట్టణం ఎస్సీగా, ఏ.ఓ.పోర్ట్ డైరెక్టర్ సీ పోర్ట్స్ గా, ప్రకాశం ఎస్పీగా, పదోన్నతిపై పోలీస్ హెడ్ క్వార్టర్స్, ఆనక అక్టోపస్ ఎస్పీగా ఏడాది కాలం పాటు ఆయన పని చేశారు. 16 బెటాలియన్ వైజాగ్ కు ఆయన బదిలీపై వెళ్లారు. ఆపై గ్రేహౌండ్స్ డి.ఐ.జి.గా ఆయనకు పదోన్నతి పొందారు. 19.07.2024న కర్నూలు రేంజ్ డి.ఐ.జి.గా బదిలీపై వచ్చి, ఆయన బాధ్యతలు స్వీకరించారు. రుచి-అభిరుచులు : తాను సాత్వికాహారాన్ని ఎక్కువగా ఇష్టపడుతుంటారు. శాఖాహారంలో అయితే




ఆవకాయ,ముద్దపప్పు అంటే చాలా ఇష్టం. ఇక....మాంసాహార వంటకాల్లో ఫలావ్ అనే డిష్ అంటే తనకు తగని మక్కువ. ఇక అభిరుచుల విషయానికి వస్తే...తరచుగా ప్రయాణాలు చేస్తుంటారాయన. అంతే కాదు..అవసరార్థులైన బాధితులు తన వద్దకు వస్తే..సరైన,సత్వర న్యాయం పొందేదాకా...ఆయన విశ్రమించరు, విరామమెరుగరని తన వ్యవహార శైలి బాగా తెలిసిన శాఖ అధికారులే...అంటుంటారు.

స్ఫూర్తి-ఆదర్శం : తాను మెడిసిన్ కోర్సు చేస్తున్నప్పుడు,అలాగే సివిల్స్ ప్రిపేరవుతున్న సందర్భంలో ఈనాడు తెలుగు దినపత్రికలో తరచుగా పోలీసు శాఖలో సమర్థులైన సురేంద్రబాబు,అనూరాధ,ఉమేష్ చంద్ర లాంటి అధికారులకు సంబంధించిన పాజిటివ్ కథనాలు ఎక్కువగా ప్రచురితమయ్యేవి. అవి చూసి, తాను ఆ స్థాయిని చేరుకోవాలని...నిశ్చయించుకున్నారాయన. బాధ-ఆనందం : తమ చిన్న కూతురు దాదాపుగా 40 రోజుల పాటు అనారోగ్యానికి గురైనప్పుడు తాననుభవించిన బాధ,ఆవేదన వర్ణనాతీతమంటారాయన. ఇక ఆనందించిన సందర్భాలంటే..తన ద్వారా బాధితులకు సరైన న్యాయం లభించిన సందర్భాలన్నీ తాను ఆనందించినవేనంటుంటారాయన.

సినిమాలు : గతంలో తెగ చూసేవారు. కానీ ఇప్పుడు వీలు దొరకని పరిస్థితి. అయినా...ఇప్పటికీ చాలా సందర్భాల్లో ఫస్ట్ డే బెనిఫిట్ షో లు చూస్తున్న సందర్భాలనేకమున్నాయి. అయితే..తానిప్పుడు ఓ బాధ్యత కలిగిన ఉన్నతాధికారి అయిన నేపధ్యంలో మఫ్టీలో ఎవ్వరికీ తెలియకుండా, ప్రైవేటు వెహికల్ లో వెళ్లి చూసి వస్తుంటారాయన.

న(మె)చ్చిన..నటీ,నటులు : మహానటి సావిత్రి,సూపర్ స్టార్ క్రిష్ణ,మెగాస్టార్ చిరంజీవి,పవర్ స్టార్ పవన్ కళ్యాణ్,సూపర్ స్టార్ మహేష్ బాబు,యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్.

న(మె)చ్చిన.. నేతలు : ప్రజల కోసం పని చేసిన, చేస్తున్న వారంతా తాను మెచ్చిన, తనకు నచ్చిన నేతలే. బెస్ట్ ఫ్రెండ్స్ : తాను శాఖాపరంగా కొంత రిజర్వ్‌గా ఉండాల్సి ఉన్నా, స్వతహాగా తాను అందరితోనూ కలుపుగోలుతనంగా ఉంటుంటారు. ఈ క్రమంలో తనకు హితులు,సన్నిహితులు చాలా మందే ఉన్నారు. అయితే..ప్రత్యేకించి బెస్ట్ ఫ్రెండ్స్ గా చెప్పాల్సి వస్తే..ఒకరిద్దరి పేరు ఆయన చెబుతారు. యు.ఎస్.లో ఉండే కుప్పం వెంకటేశ్వర్లు, కోనేరు జయంత్, పాలడుగు రాంబాబు,అటవీ శాఖాధికారి నరేంద్రనాథ్,తదితరుల పేర్లను ఆయన ప్రస్తావిస్తారు. విధుల నిర్వర్తణ..ఓ..మైలు రాయి : తాను పని చేసిన ప్రతి చోటా ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గని తత్వం తనది. అందుకే తాను ఎక్కడ పని చేసినా తన వ్యవహారశైలితో అటు రాజకీయ నాయకులను, ఇటు కింది స్థాయి సిబ్బందిని ఉరుకులు,పరుగులు పెట్టించారాయన. విశాఖ జిల్లా ఎస్పీగా తాను పని చేసిన 2 ఏళ్ల కాలాన్ని ఇప్పటికీ చాలా మంది మరచిపోలేరంటే తన నైజమెలాంటిదో ఎవ్వరికైనా ఇట్టే అర్థమైపోతుంది. తాను విశాఖలో నక్సలిజాన్ని నియంత్రించగలిగారు. గంజాయి సాగును,సరఫరాపై ఉక్కుపాదం మోపారు. తాను సీ పోర్ట్ లో డైరెక్టర్ గా పని చేస్తున్నప్పుడు అక్కడ తరచుగా పడవ ప్రమాదాలు జరిగి పలువురి ప్రాణాలు నీటి పాలయ్యేవి. అలా జరుగకుండా ఏం చేయాలని యోచించిన తాను బోట్ సేఫ్టీ మ్యాన్యువల్ ను రూపొందించి, ప్రభుత్వానికి అందజేసిన ఘన చరితుడాయన. ఒత్తిళ్లు..సహజమే : పోలీసు శాఖలో ఉన్నతాధికారిగా ఒత్తిళ్లన్నవి అత్యంత సహజమేనంటుంటారాయన. చాలా సార్లు అస్సలు ఈ శాఖకు ఎందుకొచ్చానా..? అని మధనపడిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే...శాఖలో ఒత్తిళ్లు సర్వసాధారణమేనని, అయితే..చట్టం ఎవ్వరికీ చుట్టం కాదు, ఆ చట్టమన్నది తన పని తాను చేసుకుంటూ పోతుందని అందరికీ ఓర్పుగా, నేర్పుగా వివరించి, వారిని సమాధానపరచ గలిగితే...శాఖలో పని చేయడం..అంత పెద్ద కష్టం కాదని, ఇదే సందర్భంలో ఆరోపణలు,విమర్శలన్నవి ఎదుర్కొనక తప్పదని..అంగీకరించేందుకు ఏ మాత్రం వెనుకాడని..నిజవాదాయన. నిజమైన...పోలీసులు : మీ దాకా వస్తే అస్సలు ఓ నిజమైన పోలీసంటే ఎలా ఉండాలంటే...ఆయన చెప్పే సమాధానం..విన్న వారిని ఆశ్చర్య చకితులను చేస్తుంది. సినిమాల్లో హీరోలను చూసి, వారిని నిజమైన పోలీసులనుకోరాదని, వివిధ సమస్యలపై పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితులను ముందు చక్కగా పలకరించి, వారి సమస్య ఏంటో తెలుసుకుని, ఆ సమస్య పరిష్కారానికి ఏం చేయాలని యోచించి, సత్వర న్యాయం బాధితులకు అంది వచ్చేలా చేసే వారే తన ద్రుష్టిలో నిజమైన పోలీసులంటోన్న..తాను...ఓ..సత్యవాది.

ఫ్రెండ్లీ..పోలీసింగ్ తో...అనర్థాలే : పోలీసు శాఖలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అనే పదానికి అస్సలు అర్థమే లేదంటారాయన. నేరాలకు పాల్పడే వారితో ఫ్రెండ్లీగా ఉంటే...అస్సలు నేర నియంత్రణ అన్నది ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నిస్తారు. పోలీసులంటే అసాంఘిక శక్తులకు భయముండాలని, అదే సమయంలో పోలీసులు సైతం తమ వద్దకు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా మెలగాలని సూచిస్తున్న తాను...ఓ..సమాజ హితైషి. నిరంతర..సేవకుడు : చట్టపరమైన విషయాల్లో సత్వర న్యాయం కోరి వచ్చే బాధితులెవ్వరైనా తనను కర్నూలు బి.క్యాంప్ లో ఉన్న తన కార్యాలయంలో నేరుగా కలవవచ్చంటారాయన. అలా వీలు కాని పక్షంలో తన మొబైల్ నెంబర్ : 94406 27214లో మరీ..అత్యంత అవసరమైన వారు తనను సంప్రదించి, తగిన సలహాలు,సూచనలు పొందవచ్చంటోన్న తాను...నిస్సందేహంగా...ఓ...సమాజహితైషి.

యువతకు..సందేశం : యువత భారతీయ విలువలను నిలపకపోయినా..ఫర్వాలేదు, కానీ మన దేశ ఔన్నత్యాన్ని భంగపరచరాదు. ఏ దేశమేగినా, ఎందుకాలిడినా నిలపరా నీ జాతి నిండు గౌరవమన్న చందాన...యువత నైతిక విలువలతో, ఆదర్శ భావాలతో జీవించాలి,జీవితంలో స్థిరమైన లక్ష్యాలను నిర్ణయించుకుని, వాటిని సాధించి, తమకున్నంతలో సమాజ సేవలో తరించాలని యువతకు సూచిస్తున్న తానెంతటి మానవతావాదో...కాదంటారా..? జీవితం...క్షణభంగురం : అవును..జీవితమన్నది కేవలం క్షణ భంగురమన్న వాస్తవాన్ని అటు మహిళలు కావచ్చు, ఇటు..అన్నదాతలు కావచ్చు...గుర్తించాలి. అన్నింటా ముందుకు సాగుతోన్న ప్రస్తుత తరుణంలో..అంటే ఆకాశంలో సగం,అన్నింటా సమమన్న చందాన మహిళలు విద్య,ఉద్యోగ,ఉపాధి రంగాల్లో ముందుకు దూసుకుపోతోన్న ఈ సమయాన..సమస్యలొచ్చాయని క్షణికావేశానికి గురై మహిళలు ఆత్మహత్యలకు పాల్పడరాదంటోన్న తాను...ఓ మహిళాభ్యుదయవాది. అంతే కాదు..ఆరుగాలం శ్రమించినా, ప్రక్రుతి ప్రకోపానికి గురై లేదా, గిట్టుబాటు ధరలు లేక..అప్పుల పాలై బలవన్మరణాలకు పాల్పడి తమ అయినవారిని అనాథలను చేయరాదని సూచిస్తోన్న తాను..రైతన్నల పక్షపాతి.

జీవితాశయం : భగవంతుడు ఈ స్థాయిని జీవితాన చేరుకునేందుకో సదావకాశాన్ని ఇచ్చాడు. ఈ స్థాయిని చేరుకున్న తాను ఓ మంచి అధికారిగా చేతనైనంతలో పదుగురికి సాయం చేసి, మంచి మనిషిగా పేరొంది, ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోవడమే తన జీవితాశమంటోన్న తాను...ఓ..మనస్సున్న మనిషి.



Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310